ప్రజాశక్తి
బుధవారం 9 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

# రబీపైనే ఆశలు

## ఖరీఫ్‌లో 2.70 లక్షల ఎకరాలు ఖాళీ - ఆరుతడి పంటల సాగు పెరిగే అవకాశం

ఖరీఫ్‌లో సాగు చేయని భూముల్లో రబీ పంటల సాగుకు రైతులు మొగ్గుచూపుతున్న నేపథ్యంలో రబీలో సాధారణ విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. రబీలో వరికి అవకాశం లేకపోవడం వల్ల ఎక్కువ మంది ఆరుతడి పంటలతో పాటు శనగ, జొన్న, మొక్కజొన్న ఎక్కువగా సాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

పల్నాడు జిల్లాలో 7 లక్షల ఎకరాల్లో ఖరీఫ్‌లో సాగు చేస్తారని అంచనా కాగా కేవలం 5 లక్షల ఎకరాల్లోనే పంటలు వేశారు. ఇందులో వరి కేవలం 80 వేల ఎకరాల్లోనే వరి సాగు అయింది. మిగతా భూములల్లో మిర్చి, పత్తి, కంది తదితర పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఏ పంటలు వేయకుండా ఖాళీగా ఉన్న రెండు లక్షల ఎకరాలలో రబీ కింద జొన్న, మొక్కజొన్న, శనగ, మినుము, పెసర, ఇతర ఆరుతడి పంటలు సాగు చేస్తారని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పత్తి పూత, కాయ దశలో ఉంది. కొన్ని ప్రాంతాల్లో మొదటి తీతకు సిద్ధంగా ఉంది. మిరప ఎదుగుదల దశలో ఉంది. దీంతో ఖరీఫ్‌లో వేసిన పంటలు చేతికి వచ్చిన తరువాత రబీ పంటలు వేయడానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. వరి సాగు కూడా ఆలస్యంగా జరిగింది. వరి ప్రస్తుతం ఎదుగుదల దశలో ఉంది. వరి కోతలు జనవరిలో జరిగే అవకాశం ఉంది. దీంతో పల్నాడులో మొదటి పంట తరువాత రెండో పంటకు అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఖరీఫ్‌లో పంట వేయకుండా ఖాళీగా ఉన్న రెండు లక్షల ఎకరాల్లోనే రబీ సాగుకు అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2.65 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అధికారులు ప్రకటించగా కేవలం 1.65 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. 1.30 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు 2లో

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్ , వేదికపై ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

# స్వర్ణాంధ్ర-2047పై అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

స్వర్ణాంధ్ర-2047 ఏర్పాటులో భాగంగా జిల్లా అభివృద్ధి విజన్ డాక్యుమెంట్ రూపొందిచనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దీనిపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వివిధ సంస్థలు, సంఘాల నుంచి ప్రతినిధులు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశమయ్యారు. 2023-2024 నుండి 2028-2029 ఆర్థిక సంవత్సరాల్లో వివిధ శాఖల ద్వారా తీసుకునే చర్యలపై రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలను జాయింట్ కలెక్టర్ భార్గవతేజ వివరించారు. మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంపై నమ్మకం కలిగించేలా రైతులకు చేయూతనివ్వాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికి కుళాయి, పాఠశాలల అభివృద్ధి, డ్రాపౌట్స్ తగ్గిపు, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించాలని, సింగల్ విండో ద్వారా కొత్త పరిశ్రమలకు అనుమతులిస్తామని అన్నారు. బిఆర్ స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. రాజ్యసభ సభ్యులు 2లో

## గ్యాంగ్‌రేప్ కేసులో ఇద్దరికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మూడేళ్ల కిందట కలకలం సృష్టించిన గ్యాంగ్ రేప్ కేసులో ఇద్దరికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.66వేల జరిమానా విధిస్తూ గుంటూరు 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి కె.నీలిమ మంగళవారం తీర్పునిచ్చారు. మేడికొండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో భార్యాభర్తలు 2021 సెప్టెంబర్‌లో ఒక ఫంక్షన్‌కి వెళ్లి 2లో

# మళ్లీ దారుణాలు పడగ

## అప్పులకు వాయిదా కట్టకపోతే చావండంటూ మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎప్పటికప్పుడు నెత్తిమీద వచ్చిపడే అవసరాలు.. సమయానికి డబ్బు అందదు.. ఎవరో ఒకరి దగ్గర చేయి చాచాల్సిందే.. పేదల వాడల్లో నిత్యం ఎదురయ్యే ఇలాంటి పరిస్థితులనే అదునుగా చేసుకున్న ప్రైవేటు మైక్రోఫైనాన్స్ సంస్థలు అప్పులిచ్చి మితిమీరిన వడ్డీతో పేదల మూలుగలు పీలుస్తున్నాయి.. సమయానికి వాయిదా డబ్బులు ఇవ్వకుంటే ఇళ్ల ముందు తిష్టేసుకోవడంతోపాటు కట్టలేకపోతే చచ్చిపోండి.. అనే దాకా బెదిరింపులకు దిగుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నడుస్తున్న ఈ వ్యవహారం తాజాగా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని వడ్డెర కాలనీలో వెలుగు చూసింది. బాధిత మహిళల వివరాల ప్రకారం..

మండలంలో దాదాపు ఏడు వరకూ వివిధ రకాల ప్రైవేటు మైక్రోఫైనాన్స్ సంస్థలు పేదల వాడలను లక్ష్యంగా చేసుకుని అప్పులిస్తున్నారు. ప్రదర్శన, స్పందన, కీర్తన, బందం, పిన్‌కేర్, ఐడిఎఫ్‌సి తదితర పేర్లతో గుంటూరు, 2లో

ప్రత్తిపాడులో డబ్బుల కోసం తిష్టేసుకు కూర్చున్న ప్రదర్శన మైక్రోఫైనాన్స్ సంస్థ గుంటూరు బ్రాంచ్ మేనేజర్ రాజేష్



దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు

## రూ.45.50 లక్షల ఫోన్లు రికవరీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లాలో గత మూడునెలల వ్యవధిలో రూ.45.50 లక్షల విలువైన 300 బ్రాండెడ్ కంపెనీల ఫోన్లు పొగొట్టుకున్న వారికి వాటిని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ తమకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు అందిన రోజు నుంచి ఫోన్లు దొరికే వరకు టెక్నికల్ సిబ్బంది తన శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ పోయిన వెంటనే ఫిర్యాదు చేస్తే సెల్‌ఫోన్‌లో ఉన్న సమాచారం దుర్వినియోగం కాకుండా సెల్‌ఫోన్ బ్లాక్ అవుతుందన్నారు. పోగొట్టుకున్న ఫోన్‌ను త్వరితగతిన రికవరీ చేస్తామన్నారు. జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లాల వారి 2లో

## రూ.68.77 లక్షల ఎరువులు, పురుగు మందులు సీజ్

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని పురుగు మందులు, ఎరువులు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు చేపట్టిన అధికారులు రూ.68 లక్షల 77 వేల 537 విలువైన సరుకున సీజ్ చేశారు. అనుమతులు లేని బయో ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎడిఎ రవికుమార్ తెలిపారు. తనిఖీల్లో ఐదు మండలాల అధికారులైన అంకారావు, అంజిరెడ్డి, రామారావు, సుగుణ బేగం, ప్రవీణ పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న అధికారులు

## 10న అవగాహన ఆధ్వర్యంలో 'మనమూ పాడుదాం రండి' కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

ఔత్సాహిక గాయకుల కోసం అవగాహన సంస్థ గత పదిహేను సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమాన్ని అక్టోబర్ 10న నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అరండల్‌పేట 15వ లైన్, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో 10న సాయంత్రం 6 గంటలకు దసరా పండుగను పురస్కరించుకొని ప్రత్యేకంగా భక్తిపాటల కార్యక్రమం ఏర్పాటు చేశామని, సినిమా, భక్తి పాటల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఔత్సాహిక గాయకులు పాల్గొనాలని కోరారు.

## అరుణాచలం గిరిప్రదక్షణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-గుంటూరు

అరుణాచలంలో అక్టోబర్ 17వ తేదీన, పౌర్ణమి సందర్భంగా జరిగే గిరిప్రదక్షణ మహోత్సవాలకు ఎపిఎస్‌ఆర్‌టిసి గుంటూరు-2 డిపో నుండి స్పెషల్ హైటెక్ పుష్ బ్యాక్ బస్ ఏర్పాటు చేశామని, డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలామ్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్ అక్టోబర్ 15వ తేదీ రాత్రి 9:15 గంటలకు గుంటూరులో బయలు దేరి, అక్టోబర్ 16న శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్ టెంపుల్ సందర్శించుకొని అదేరోజు రాత్రి అక్కడ నుండి బయలు దేరి అక్టోబర్ 17 పౌర్ణమి రోజున ఉదయం అరుణాచలం చేసుకుంటుందని తెలిపారు. అదే రోజు అరుణాచలేశ్వరుని దర్శించుకొని, అక్టోబర్ 17న సాయంత్రం అరుణాచలంలో బయలుదేరి అక్టోబర్ 18న ఉదయం 6:30 గంటలకు గుంటూరు చేరుతుందని తెలిపారు. ఈ సర్వీస్‌కు 96164 నెంబర్ ద్వారా ఆన్లైన్ రిజర్వేషన్ చేసుకొనే అవకాశం ఉందని, కావున గుంటూరు పరిసర ప్రాంత యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒక్కో టిక్కెట్ ధర రూ.2420లు మాత్రమేనన్నారు. ఇతర సమాచారం కోసం 7382897459, 7382896403 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## పంచాయతీల్లో అభివృద్ధిపై శిక్షణా తరగతులు

**ప్రజాశక్తి - చేబ్రోలు :** పంచాయతీల అభివృద్ధి తదితరాలపై వైస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు నిర్వహిస్తున్న రెండోరోజు శిక్షణా శిబిరాన్ని డిప్యూటీ సిఇఒ సిహెచ్.కృష్ణ, డిపిఆర్‌సి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ పద్మరాణి మంగళవారం సందర్శించి పాల్గొన్నారు. డిప్యూటీ సిఇఒ మాట్లాడుతూ పంచాయతీరాజ్ యాక్ట్‌లోని చట్టాలపైన అందరూ అవగాహన కలిగి ఉంటేనే పంచాయతీలు అభివృద్ధి సాధ్యమని అన్నారు. **ప్రజాశక్తి- మేడికొండూరు :** ఎంపిడిఒ కార్యాలయంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు శిక్షణా తరగతులు రెండోరోజు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి వల్ల మండలం, జిల్లా, రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని ఎంపిడిఓ టి.చందన వారికి సూచించారు. కార్యక్రమంలో పిఓపిఆర్డి పి పూర్ణ శంకర్రావు, గ్రామాల ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పంచాయతీ సమస్యలపై బంద చర్చ కూడా జరిపారు.**ప్రజాశక్తి - ప్రత్తిపాడు :** మండల పరిషత్ కార్యాలయంలో రెండోరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా జడ్‌పిటిసి కృష్ణారెడ్డి విచ్చేసిన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శివపార్వతి, ఇఓపిఆర్‌డి షేక్ ఖాజా, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో భూమి సారవంతం

**ప్రజాశక్తి - చేబ్రోలు :** సేంద్రియ ఎరువులతోనే భూమి సారవంతమవుతుందని ఎడిఎ రామకోటేశ్వరి అన్నారు. మంగళవారం గొడవర్రు, గుండవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ రామకోటేశ్వరి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో అధిక దిగబడు సాధించడానికి పాటించాల్సిన మెలకువల గురించి అవగాహన కల్పించారు. భూమి భూమిసారవంతంగా, ఆరోగ్య వంతంగా ఉండేందుకు సేంద్రియ పదార్థం భూమికి అందించాలని, పచ్చి రొట్ట ఎరువులు వాడాలని తెలిపారు. అలాగే భాస్వరం ఎరువలను దుక్కిలో మాత్రమే వేయాలని పైపాటుగా వేయకూడదని తెలియజేశారు. పంట నమోదు ఉపయోగాలను రైతులకు వివరించారు. వెటర్నరీ ఎహెచ్ఓ మాట్లాడుతూ పశువుల దాణాకి గడ్డీ విత్తనాలు రాయితీ గురించి ఏహెచ్ఓ వివరించారు. గాలికుంటు టీకాలు వేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ నాయక్, గ్రామ సర్పంచులు, ఎఈ ఒ.సునీత, విహెచ్ ఎ .యామిని పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు

### పల్నాడు, గుంటూరు జిల్లా కలెక్టర్లు పి.అరుణ్‌బాబు, ఎస్.నాగలక్ష్మీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాలకు పటిష్ఠంగా ఎన్నికలను నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వివరించారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్రంలోని పెద్ద, మధ్య, చిన్న తరహా నీటి పారుదల క్రింద ఉన్న సాగు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ప్రక్రియ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో పెద్ద, మధ్య, చిన్న తరహా నీటి సంఘాలు ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుకు సంబంధిత అధికారులు పకడ్బందీగా కార్యాచరణను తయారు చేసి నివేదించాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావివ్వరదని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల ప్రక్రియ మొదలు అవుతుందని, ఇందుకు సంబంధించిన షెడ్యూలు, నామినేషన్ పత్రాలను కలెక్టరేట్లకు పంపడం జరుగు తుందన్నారు. నీటి వినియోగదారుల సంఘానికి 6 గురు ప్రాదేశిక సభ్యులను ఎన్నుకోవాలని, వారి నుంచి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎంపిక చేసుకోవాలన్నారు. నీటి సంఘానికి అధ్యక్షున్ని ఎగువ ప్రాంతాల నుండి ఎన్నుకోబడినట్లయితే, ఉపాధ్యక్షుడు దిగువ ప్రాంతాల నుండి మరియు వైస్-వెర్సా నుండి తప్పక ఎంపిక చేయబడాలని మంత్రి పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై తగుసూచనలు జారీ చేశారు.

**ప్రజాశక్తి-గుంటూరు :** సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గుంటూరు కలక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , డిఆర్ఓ పెద్ది రోజా, జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాగు నీటి వ్యవస్థకు పునర్జీవం తీసుకురావాలని, నిర్ణయించారని, నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థను సాగునీటి సంఘాల ద్వారా రైతుల ప్రాతినిధ్యంతో కాలువల పూడిక , మరమ్మతులు, గేట్లు, గట్ల బలోపేతం వంటి వాటి నిర్వహణ, పర్యవేక్షణకు సాగు నీటి సంఘాలు పని చేస్తాయని, వీటికి త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఆయకట్టు, డిస్ట్రిబ్యూటరీలు , ప్రాజెక్టుల పరిధిలో వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## స్వర్ణాంధ్ర-2047పై అభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అవకాశాలు బాగున్నా యన్నారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికను అభినందించారు. లక్ష్యాల మేరకు అభివృద్ధి సాధిస్తే దేశంలోనే గుంటూరు ఒక గొప్ప జిల్లాగా ఏర్పడుతుందన్నారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో 58 వేల మంది తమ అభిప్రాయాలు తెలియజేశారన్నారు. అన్ని మండల అధికారులు మండల స్థాయిలో ప్లాన్‌ను తయారు చేసివ్వాలన్నారు.

**అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్ సెంటర్‌లు ఉండాలి :**

**ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణ రావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ యూనివర్శిటీ అమరావతిలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో శాశ్వత ప్రాతిపదికన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. తెనాలి, తుళ్లూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేసి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. గుంటూరు ఛానల్‌ను విస్తరించాలన్నారు. జిల్లాలో 80 శాతం కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారని, వారికి వ్యవసాయ శాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అధికారిని నియమించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. కల్తీ పురుగు మందులు, విత్తనాల నివారణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గుంటూరు రూరల్ మండలంలో ఇళ్లేసుకున్న 40 వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలపై దృష్టి పెట్టాలని, రూ.4 కోట్లతో నిర్మించనున్న గుంటూరు అంబేద్కర్ భవన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీక్రిస్టినా మాట్లాడుతూ ప్రభుత్వం విద్య పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ నగరంలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయించాలని, పీకలవాగుపై ఇళ్లు నిర్మించుకుని వుంటున్నవారికి ప్రత్యామ్నాయం చూపించి ఖాళీ చేయించాలని కోరారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో క్రీడలు, నైపుణ్యాభివృద్ధి అంశాలను చేర్చాలని కోరారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)ను బలోపేతం చేయాలని, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లేసుకన్న వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణిచ్చి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

## మళ్లీ దా'రుణాలు' పడగ

(మొదటి పేజీ తరువాయి)

పెదనందిపాడు, వరగాని, ప్రత్తిపాడు, యడ్లపాడు కేంద్రాలుగా ఈ సంస్థలు నడుస్తున్నాయి. వీరితోపాటు వారాల వారీగా అప్పులిచ్చేవారూ ఉన్నారు. వీరు మహిళల వద్ద నుండి ఆధార్ కార్డు, ఫోటో, బ్యాంకు పాస్‌పుస్తకం తదితర వివరాలు తీసుకుని వారి స్తోమత ఆధారంగా రూ.20-40 వేల వరకూ అప్పులిస్తున్నారు. ఇందుకుగాను మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. తాజా ఘటనలో ప్రత్తిపాడు వడ్డెర కాలనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక తరగతులకు చెందిన 25 మంది మహిళలను గ్రూపుగా చేసి ఒక్కొక్కరికి రూ.40 వేలు చొప్పున గుంటూరు కేంద్రంగా నడిచే ప్రదర్శన మైక్రోఫైనాన్స్ సంస్థ డబ్బులిచ్చింది. నెలకు రూ.2 వేలు చొప్పున 26 నెలలు చెల్లించాలని చెప్పారు. ప్రతినెలా ఠంచనుగా డబ్బులు కట్టాలి. గ్రూపులో ఏ ఒక్కరు కట్టకపోయినా మిగతావారి వద్దా సదరు ఫైనాన్స్ సంస్థ డబ్బులు తీసుకోదు. తద్వారా చెల్లించలేని వారిపై మిగతా వారి ద్వారా తీవ్ర వత్తిడి తెస్తుండడం వీరి ఎత్తుగడ. ఈ క్రమంలో కొన్ని నెలల వరకు గ్రూపు సభ్యులమంతా వాయిదాలు చెల్లించారు. రెండు మూడు నెలల నుండి పనుల్లేక కొందరు, ఆస్పత్రులపాలవడంతో మరికొందరు వాయిదాలు చెల్లించలేక పోయారు. దీంతో ఫైనాన్స్ సంస్థ నుండి వేధింపులు మొదలయ్యాయి. ఇందులో భాగంగానే మంగళవారం స్థానిక వడ్డెర కాలనీకి సంస్థ తరుపున మేనేజర్ వచ్చి అక్కడే తిష్టేసుకుని కూర్చున్నాడు. డబ్బులు ఇస్తారా? చస్తారా? అనే రీతిలో ఒత్తిడి చేశారు. స్థానిక మహిళలు తమ దుస్థితిని వివరించి కొద్దిరోజులు సమయం అడిగినా వినకుండా నానా మాటలూ అన్నారని బాధిత మహిళలు చెబుతున్నారు. కీర్తన మైక్రోఫైనాన్స్ సంస్థ వారైతే 'డబ్బులివ్వలేకపోతే సచ్చిపోండి.. మిగతా డబ్బులు మీ పిల్లలకైనా మిగులుతాయి..' అని దూషించారని, అర్ధరాత్రిళ్లు సైతం ఇళ్లకు వచ్చి డబ్బుల కోసం నిలదీస్తున్నారని మహిళలు వాపోతున్నారు. ఈ ప్రాంత ప్రజలు వ్యవసాయం, భవన నిర్మాణ పనులే ప్రధాన ఆధారంగా జీవనం సాగిస్తుంటారు. ఇటీవల వ్యవసాయంలో పనులు పెద్దగా ఉండడం లేదని, ఇసుక సరఫరా లేక భవన నిర్మాణ పనులూ దొరకడం లేదని చెబుతున్నారు. దీనికితోడు రోగాలపాలై ఆస్పత్రుల చుట్టూ తిరగడంతో మరిన్ని అప్పులపాలయ్యామని అంటున్నారు. 'నా రెండు కిడ్నీలూ పాడయ్యాయి.. ఆటో నడిపో భర్తకు బాడుగల్లేక ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. అందుకే వాయిదాలు కట్టలేకపోయా'నంటూ ఒ మహిళ వాపోయారు. 'గర్భసంచిలో నీటి బుడగలు ఉన్నాయి.. బరువైన పనులు చేయొద్దని డాక్టర్లు చెప్పారు.. అందుకే పనికి వెళ్లలేక వాయిదా డబ్బులు కట్టలేకపోయా' అని మరోమహిళ చెప్పారు. భర్తకు మెదడు ఆపరేషన్ చేయడంతో తమ ఆర్థికి పరిస్థితి మొత్తం అల్లకల్లోలంగా మారిందని మరోమహిళ వాపోయారు.

ఇదిలా ఉండగా వేధింపుల అంశం బయటకు పొక్కడంతో ఫైనాన్స్ సంస్థ సిబ్బంది మహిళల వద్దకెళ్లి రాయబారాలు నడుపుతున్నారు. డబ్బులు, వాయిదాల విషయం ఎక్కడా చెప్పొద్దని, కావాలంటే మూణ్ణెల్ల వరకూ గడువు ఇస్తామని చెబుతున్నట్లు తెలిసింది.

## రబీపైనే ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తారని అంచనా వేయగా 80 వేల ఎకరాల్లోనే వేశారు. వరి సాగు 1.10 లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా ఉండగా కేవలం 80 వేల ఎకరాల్లో సాగు చేశారు. దీంతో మొత్తంగా 2 లక్షల ఎకరాల్లో భూములు ఖాళీగా ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 3.20 లక్షల ఎకరాలకు గాను 2.50 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. జిల్లాలో సాగు అయిన 2.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసిన ప్రాంతాల్లో 1.42 లక్షల ఎకరాల్లో రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగు చేసే అవకాశం ఉంది. సాధారణంగా జిల్లాలో మొత్తం విస్తీర్ణంలో సాగు జరిగితే వరి సాగు అయిన ప్రాంతాల్లో వరికోతలు డిసెంబరులో పూర్తయితే వెంటనే భూమిలో ఉన్న తేమ ఆధారంగా ఆరుతడి పంటలు వేయడం ఆనవాయితీ. పత్తి, మిర్చి, ఇతర పంటలు దాదాపు మార్చి వరకు కొనసాగే అవకాశం ఉండటం వల్ల వరి వేసిన ప్రాంతాల్లోనే రబీ పంటల సాగు జరుగుతోంది. ఈ ఏడాది పంట వేయకుండా ఖాళీగా ఉన్న 70 వేల ఎకరాల్లో రబీ పంటలకు వెంటనే పంటలను సాగు చేయవచ్చు. వరి సాగు చేసిన 1.42 లక్షల ఎకరాల్లో కూడా రబీ సాగు వల్ల మొత్తంగా రబీ విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది వరి, పత్తి, మిర్చి పంటల సాగు 15 శాతం వరకు తగ్గిందని అధికారులు తెలిపారు. 68 వేల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా 53 వేల ఎకరాల్లో సాగు చేశారు. 50 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేయాల్సి ఉండగా కేవలం 38 వేల ఎకరాల్లోనే చేశారు. మిగతా పంటల్లో కూడా తగ్గుదల ఉంది.

## గ్యాంగ్‌రేప్ కేసులో ఇద్దరికి 20 ఏళ్ల జైలు

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి 10 గంటలకు తిరిగి వస్తుండగా మార్గమధ్యలో నలుగురు అడ్డగించారు. భర్తను కాళ్లు చేతులు కట్టేసి వేసి భార్యపై లైంగిక దాడికి పాల్పడ్డంతోపాటు ఆభరణాలు, నగదు దోచుకున్నారు. ఈ కేసులో ఒకరు పరారీలో ఉండగా మరొకరు మైనర్ కావడంతో జువెనల్ కోర్టుకి బదిలీ అయ్యాడు. మిగతా ఇద్దరికీ 20 ఏళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. దోషులు దొంగిలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన మరొకరికి మూడేళ్ల జైలుశిక్ష రూ.5వేలు జరిమాన విధించారు. ప్రాసిక్యూషన్ తరపున పల్లపు కృష్ణ వాదించగా అప్పటి సీఐ కె.మారుతికృష్ణ కేసు దర్యాప్తు చేశారు.

## రూ.45.50 లక్షల ఫోన్లు రికవరీ

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్లుకూడా రికవరీ చేశామన్నారు. తమిళనాడు మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి ఎక్కువగా మొబైల్స్ రికవరీ అయ్యాయని తెలిపారు. ఫోన్లు అందుకున్న వారు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఐటి కోర్ ఇన్‌ఛార్జి సిఐ నాగమల్లేశ్వరరావు, ఎఎస్ఐ రాందాస్‌రెడ్డి, సిబ్బంది కిషోర్, శ్రీధర్, అరుణ, కరిముల్లా, రమేష్ పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణపై అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి తెలిపారు. దసరా సెలవులు సందర్భంగా ఈనెల 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పీఎం ఇంటర్నె షిప్ 2024 పేరుతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు వెల్లడించారు. ఆటోమోటివ్ ట్రేడ్లో 11 మంది విద్యార్థుల ఎంపిక చేసి అవగాహన కల్పిస్తున్నారు.

# మూడు బిల్లలాట ముఠా ఆటకట్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సాధారణ ప్రయాణికుల్లా ఆటోల్లో వెళుతూ తోటి ప్రయాణికులతో మాటలు కలిపి వారిని మభ్యపెట్టి మూడు బిళ్లల ఆట ఆడించి వారి వద్దున్న డబ్బులు విలువైన వస్తువులను దోచుకునే ముఠాను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కె.నాగేశ్వరరావు, సిఐ సుబ్బారాయుడు మంగళవారం వివరించారు. గతనెల 28న బాపట్ల జిల్లా మార్టూరు మండలం నాగరాజుపల్లి తండాకు చెందిన బాణావత్ రాంబాబు నాయక్, రామావత్ బాబు నాయకతో కలిసి చిలకలూరిపేట గొర్రెల మండీలో తన 16 పొట్టేళ్లను అమ్ముకోగా వచ్చిన రూ.1.15 లక్షలతో సొంతూరుకు వెళ్లేందుకు ఆటోకోసం నిరీక్షిస్తున్నారు. ఇంతలో కొందరు వ్యక్తులు వచ్చి వారిని ఆటోలో ఎక్కించుకొని బయలుదేరారు. మాటలు కలిపి మార్గం మధ్యలో మూడు బిలళ్లలాట ఆడించారు. వారివద్దున్న డబ్బులో రూ.17,500 లాక్కుని బాధితులను రామచంద్రపురం డొంక వద్ద వదిలేసి వెళ్లిపోయారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితులైన బండారు ఏడుకొండలు, శివరాత్రి నాగేంద్రబాబు, జట్టిపాటి నాగరాజు, శివరాత్రి కొండలు, జెట్టిపాటి శ్రీను ఆటోలో నరసరావుపేట వైపు వెళ్తుండగా మండలంలోని కావూరు బస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. వారి నుండి రూ.16 వేలను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఫిర్యాదు సందర్భంలో బాధితులు తమ వద్ద నుండి రూ.1.15 లక్షలు నిందితులు కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని, విచారణలో మాత్రం రూ.17,500 మాత్రమే తీసుకున్నట్లు తేలిందని డీఎస్పీ అన్నారు. ఫిర్యాదుదారులు నిజాయితీతో వ్యవహరించాలని, సొమ్ము వివరాలు కచ్చితంగా మాత్రమే చెప్పాలని కోరారు. తప్పుడు సమాచారం ఇస్తే వారిపైనా చర్యలకు అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సిఐ బి.సుబ్బారాయుడు, ఎస్ఐ జి.కుమార్, సిబ్బంది శివరామకృష్ణ, రోజ్‌బాబు, దేవరాజు, కె.మధుబాబును డీఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరావు, సిఐ సుబ్బారాయుడు.. వెనక వరుసలో ముసుగులో నిందితులు

## మిర్చి నిల్వలు

| | బ్యాగులు |
|---|---|
| మిర్చి దిగుమతి | : 47,486 |
| మిర్చి ఎగుమతి | : 49,047 |
| మిర్చి నిల్వ | : 22,368 |

## మిర్చి ధరలు

| | రూపాయలలో |
|---|---|
| 334 | 8,000 - 16,500 |
| నెం.5 | 9,500 - 13,500 |
| 273 | 10,000 - 13,000 |
| 341 | 10,000 - 16,000 |
| నాన్ ఎసి | |
| తేజ | 7,500 - 18,700 |
| బడిగి | 8,500 - 16,000 |
| దేవనూరు డీలక్స్ | 9,000 - 14,500 |
| తాలుకాయలు | 5,000 - 12,000 |
| ఎసి | |
| 334 | 8,500 - 15,000 |
| నెం.5 | 12,500 - 17,500 |
| 341 | 9,000 - 16,000 |
| 4884 | 11,500 - 15,000 |
| తేజ | 10,000 - 18,500 |
| బడిగి | 9,000 - 15,900 |
| దేవనూరు డీలక్స్ | 11,200 - 15,500 |
| తాలుకాయలు | 5,000 - 10,000 |

## చోరీ కేసుల్లో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ద్విచక్ర వాహనాలతోపాటు ఏసీలను దొంగలిస్తున్న కేసుల్లో ఒకర్ని మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను ఎస్ఐ వెంకట్ మంగళవారం వెల్లడించారు. మంగళగిరి మండలం నవులూరుకు చెందిన మహమ్మద్ సుహేల్ అహ్మద్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుండి ఒక ఏసీ, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చినకాకాని గ్రామ పరిధిలోని హాయ్ లాండ్ రోడ్డులో గల యాగంటి అపార్ట్మెంట్, జుపిటర్ అపార్ట్మెంట్ క్రిస్టల్ అపార్ట్మెంట్లలో చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కాగా పట్టుబడిన వ్యక్తి 13 కేసుల్లో నిందితుడు కాగా ఇప్పటికే పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. గతంలో ఆడపిల్లల వెంటపడి వేధించినట్లు ఫిర్యాదులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

అరెస్టయిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న వాహనాలు, ఏసీతో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు


**IN THE COURT OF THE 13 TH ADDL DISTRICT JUDGE COURT, NARASARAOPET.**
**MVOP NO.13/2023.**

Chelli Prakasha Rao @ Chelli Prakash ..... Petitioner

And

1) Surisetti Ananda Kumar (age 20y) S/o Praveen Kumar, Prathipadu Village & Mandal, Guntur Dist. ... Respondants

పై నెం. MVOP లో మీకు ఎన్నిసార్లు కోర్టు వారి ఉత్తరంలో ప్రకారం MVOP నోటీసులు పంపించినను మీకు ఈ MVOP వ్యవహారం తెలిసి కూడా సదరు MVOP నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయు చున్నారు కనుక ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది సదరు పైకోర్టు వారి ఎదుట ది. 25-10-2024వ తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ మీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గలక్షేపణం తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 25-10-2024

ఇట్లు.
**G. Ravi Gandhi,**
**Advocate for Plaintiff,**
**Narasaraopet.**

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు, దర్శి.**
**I.P No: 33/2023**

బిట్వీన్:
కురిచేటి ఏడుకొండలు ...పిటిషనర్
V/S
కురిచేటి రాంబాబు మరికొందరు ఇతరులు..
...రెస్పాండెంట్స్

**R1)** కురిచేటి రాంబాబు S/o వెంకటేశ్వర్లు, నిదానంపాటి అమ్మవారి ఆలయం దగ్గర, లింగంగుంట్ల కాలనీ, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.
**R3)** కురిచేటి శ్రీనివాసరావు S/o వెంకటదాసు, LEF చర్చి దగ్గర, ఆంటీ మిల్క్ సెంటర్, రామిరెడ్డిపేట, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావాలో 1వ మరియు 3వ ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియపరచచడమైనది ఏమనగా పై దావాలో మీ నోటీసు నిమిత్తం ది. 24-10-2024 న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
**వాయిదా ది.24-10-2024**

ఇట్లు.
**గుండాల సురేష్ బాబు,**
**పిటిషనర్ తరపు న్యాయవాది,**
**నరసరావుపేట, పల్నాడు జిల్లా.**
సెల్ నెం.**8328442282, 9985519853**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు**
**O.S.No.271/2021**

Between:
Union Bank of India(e-Andhra Bank)
Main Branch, Chilakaluripet
Rep.by Its Chief Manager ....Plaintff
Vs
1.Karivumula Mannaeiah, S/o. Rendava Narasaiah, Hindu, aged 58 years, Agriculturist, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District, JCJC, Chilakaluripet. ...1st Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.25-10-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచుకో గలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

**వాయిదా తేది:ది.25-10-2024న ఉదయం గం.10-30ని.లకు**

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//
**Pratap Srinivas, B.Com.,B.L**
**Advocate & Notary,**
**9th Line, Pandaripuram,**
**Chilakaluripet-522616, Guntur(Dt.)A.P.**

**నోటీసు**
**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, నరసరావుపేట, పల్నాడుజిల్లా.**
**ఓ.యస్.నెం. 312/2023**

బిట్వీన్ :
నల్లబోతుల కృష్ణ, S/o వెంకట నారాయణ ....వాది
అండ్
బొందలపాటి హరీష్‌బాబు, S/o వెంకటేశ్వర్లు
.... ప్రతివాది

టు,
బొందలపాటి హరీష్‌బాబు, S/o. వెంకటేశ్వర్లు, నివాసం : నకరికల్లు గ్రామం మరియు మండలం, ప్రస్తుతం తక్కెళ్ళపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ పైకోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది 14-10-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
**వాయిదా ది.14-10-2024**

**ఆరెకూటి శ్రీనివాసరెడ్డి,**
**అడ్వకేట్,**
**నరసరావుపేట.**
సెల్ నెం. : **99899 14949**

**పత్రికా ప్రకటన**
**మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు**
**ఓ.యస్.నెం.140/2021**

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ బరోడ రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి ...వాది
ఎదిరి
పాలడుగు వీరాంజనేయులు మరి ఒకరు
...ప్రతివాదులు

టు:
**1వ ప్రతివాది:** పాలడుగు వీరాంజనేయులు, తండ్రి నారాయణ, డోర్.నెం.30-410, కీర్తి థియేటర్ రోడ్డు ఎ.బి.యం కాంపౌండ్, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడ, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని మీరు బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారి అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావా సమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై కోర్టునందు వాయిదా ది.16-10-2024న అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని ఉ॥10-30 ని.లకు పై కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)**
వాయిదా:16-10-2024

ఇట్లు
**చాగంటి వీరాంజనేయ చౌదరి,**
**వాది తరపు న్యాయవాది,**
**వినుకొండ, సెల్ నెం.9848021892**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు**
**O.S.No.267/2021**

Between:
Union Bank of India(e-Andhra Bank)
Main Branch, Chilakaluripet
Rep.by Its Chief Manager ....Plaintff
Vs
1.Voddula Gopikrishna S/o. Parvathalu, Hindu, aged 51 years, Agriculturist, Door No.504/1, Pothavaram Village, Chilakaluripet Mandal, Palnadu District, JCJC , Chilakaluripet.
2.D.Kasiyya, S/o. Venkaiah, Hindu, aged 45 years, Agriculturist, Marrivumula Village, Pulllalacheruvu Mandal, Prakasam District, JCJC, Markapuram. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.17-10-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచుకో గలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

**వాయిదా తేది:ది.17-10-2024న ఉదయం గం.10-30ని.లకు**

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//
**Pratap Srinivas, B.Com.,B.L**
**Advocate & Notary,**
**9th Line, Pandaripuram,**
**Chilakaluripet-522616, Guntur(Dt.)A.P.**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు**
**O.S.No.49/2023**

Between:
Union Bank of India(e-Andhra Bank)
Main Branch, Chilakaluripet
Rep.by Its Chief Manager ....Plaintff
Vs
1.Shaik Khasim, S/o Shaik Moulali, Muslim, aged 45 years, Agriculturist, Door No.1-142, Chilakaluripet Post & Mandal, Palnadu District, JCJC , Chilakaluripet.
2.Pennaboina Satyanarayana S/o. Peda Narasaiah, Hindu, aged 40 years, Agriculturist, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District, JCJC, Chilakaluripet. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.25-10-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచుకో గలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

**వాయిదా తేది:ది.25-10-2024న ఉదయం గం.10-30ని.లకు**

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//
**Pratap Srinivas, B.Com.,B.L**
**Advocate & Notary,**
**9th Line, Pandaripuram,**
**Chilakaluripet-522616, Guntur(Dt.)A.P.**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు**
**O.S.No.238/2021**

Between:
Union Bank of India(e-Andhra Bank)
Main Branch, Chilakaluripet
Rep.by Its Chief Manager ....Plaintff
Vs
1.Karravula Pitchamma, W/o. Manneaiah, Hindu, aged 50 years, Agriculturist, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District, JCJC, Chilakaluripet.
2.Naidu Vijaya Babu, S/o. Hanumantha Rao, Hindu, aged 45 years, Agriculturist, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District, JCJC, Chilakaluripet. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.25-10-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచుకో గలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

**వాయిదా తేది:ది.25-10-2024న ఉదయం గం.10-30ని.లకు**

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//
**Pratap Srinivas, B.Com.,B.L**
**Advocate & Notary,**
**9th Line, Pandaripuram,**
**Chilakaluripet-522616, Guntur(Dt.)A.P.**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు**
**O.S.No.48/2023**

Between:
Union Bank of India(e-Andhra Bank)
Main Branch, Chilakaluripet
Rep.by Its Chief Manager ....Plaintff
Vs
1.Bolla Koteswara Rao, S/o Chalamaiah, Hindu, aged 65 years, Agriculturist, Kesanupalli Village, Narasaraopet Mandal, Palnadu District, JCJC , Narasaraopet.
2.Maddali Srinivasa Rao, S/o. Nageswara Rao, Hindu, aged 50 years, Agriculturist, Door No.2-143, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District, JCJC, Chilakaluripet. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.25-10-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచుకో గలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

**వాయిదా తేది:ది.25-10-2024న ఉదయం గం.10-30ని.లకు**

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//
**Pratap Srinivas, B.Com.,B.L**
**Advocate & Notary,**
**9th Line, Pandaripuram,**
**Chilakaluripet-522616, Guntur(Dt.)A.P.**

## ఇసుకను సరఫరా చేస్తేనే కార్మికులకు ఉపాధి

ప్రజాశక్తి - అచ్చంపేట

ఉచిత ఇసుక సరఫరాను సరళతరం చేసి భవన కార్మికులకు పనులు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ శ్రీనివాసయాదవ్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ట్రాక్టర్ ఇసుక గ్రామాల్లో రూ.6 వేలకు అమ్ముతున్నారని, భవన నిర్మాణ పనులు నిలిచి కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని చెప్పారు. కార్మికులకు నిలిచిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతోపాటు పాత కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సిపిఎం నాయకులు జి.రవికుమార్, రైతు సంఘం నాయకులు షేక్ హసన్, కేకే రెడ్డి, డిబిఆర్‌ఎఫ్ మండల కార్యదర్శి ఎస్.అశోక్, విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షులు కె.సుబ్బారావు ఉన్నారు.

## ప్రజల నుండి అర్జీలు తీసుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణం 24వ వార్డులోని మంగళవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ స్వీకరించారు. పింఛను, విద్య, వైద్యం, గృహ నిర్మాణం తదితర సమస్యలపై స్థానికులు వినతులిచ్చారు. వీటిని వీలైనంతర త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తామని చెప్పారు. టిడిపి నాయకులు వై.రామస్వామి, సిహెచ్.శ్రీనివాసరావు, షేక్ జాన్‌బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కవి కరీముల్లాకు అబ్దుల్ కలాం అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణానికి చెందిన కవి కరీముల్లా.. ఎపిజె అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపికయ్యారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈ నెల 13న జరిగే జాతీయ మేథావుల సదస్సులో అవార్డును ప్రదానం చేస్తామని నూర్‌బాషా ముస్లిమ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.బాజి తెలిపారు. తెలుగు సాహిత్య రంగంలో కవిగా కరీముల్లా చేసిన రచనలు సమాజాన్ని జాగృతం చేసే విధంగా విశేష ప్రభావాన్ని కలిగించాయని పేర్కొన్నారు. పేదల, పీడితుల సమస్యలపై ఆయన కలం అక్షర సమరం సాగించిందని అభినందనలు తెలిపారు. కరిముల్లా ఇప్పటి వరకు రచించిన 26 పుస్తకాలు జాతీయ సమైక్యతకు, మతసామరస్యానికి కట్టుబడి తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా గుర్తింపు పొందాయని చెప్పారు. ఆయన కవిత్వం ఇంగ్లీష్, కన్నడం, హిందీ, ఉర్దూ, ఒరియా భాషల్లో అనువాదమై దేశవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనాంశంగానూ, పాఠ్యాంశాలుగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక రాష్ట్ర, జాతీయ అవార్డులు, పురస్కారాలు అందుకున్న కరీముల్లా వినుకొండ ప్రాంతానికి గర్వకారణమని పలువురు కవులు, కళాకారులు ప్రశంసించారు.

# రూ.కోట్ల బిల్లులు చెల్లించక.. రూ.లక్షల్లో ఫీజులు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పలు అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో పలువురు కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ కేసులకు సంబంధించి కోర్టు ఫీజుల రూపంలో మున్సిపాల్టీ రూ.4 లక్షల 75 వేల 500ను తన సాధారణ నిధుల నుండి వెచ్చించాల్సి వచ్చింది. ఉన్న నిధుల ఆధారంగా టెండర్లు పిలిస్తే ఈ ఇబ్బందులు ఉండేవి కాదని, కనీసం బిల్లులు చెల్లించినా ప్రజాధనం వృథా అయ్యేది కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. పట్టణంలో 2022-24 మధ్య కాలంలో రహదార్లు, సైడు కాల్వలు, ఆర్చీల నిర్మాణం, పలు వార్డులకు తాగునీటి సరఫరా, చెరువుకు నీరు పెట్టడం, ఇతర పనులకు పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ.6.20 కోట్లను మున్సిపాల్టీ చెల్లించాల్సి ఉంది. వీటిని చెల్లింకపోవడంతో ఆరుగురు కాంట్రాక్టర్లు కోర్టును

ఆశ్రయించి 61 పిటీషన్లు వేశారు. ఒక కాంట్రాక్టర్‌కు 8 పనులుకు సంబంధించి రూ. 70 లక్షలు రావాల్సి ఉండగా ఆయన ఏడు పిటీషన్లు వేశారు. మరో కాంట్రాక్టర్ 6 పనులకు సంబంధించి రూ.10 లక్షలు రావాల్సి ఉండగా రెండు పిటీషన్లు వేశారు. మరొకరు రూ.4.96 కోట్లు రావాల్సి ఉండగా 36 పిటీషన్లు వేశారు. ఇంకొకరు మూడు పనులకు సంబంధించి రూ.20 లక్షల బిల్లుల కోసం రెండు పిటీషన్లు వేశారు. మరొకరు నాలుగు పనులకు సంబంధించి రూ.20 లక్షలు రావాల్సి ఉండగా రెండు పిటీషన్లు వేశారు. మరో కాంట్రాక్టర్ 12 పనులకు సంబంధించి రూ.1.20 కోట్లు రావాల్సి ఉందని 12 పిటీషన్లు వేశారు. మున్సిపాల్టీలో రూ.3 కోట్ల నిల్వ ఉన్నా తమ బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు అంటున్నారు. మరోవైపు కాంట్రాక్టర్ల పిటీషన్లకు సంబంధించి హైకోర్టు ఆదేశాలకు ప్రతిస్పందన వాకాల్తా వేయడం కోసం ఒక్కో పిటీషన్‌కు రూ.7500 చొప్పున మున్సిపాల్టీ ఖర్చు చేసింది. ఈ విషయాన్ని గతనెల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అజెండాలో మొదటి అజెండాగా పేర్కొన్నారు. నిధుల అందుబాటు ఆధారంగా టెండర్లు వేసి ఉంటే తమకు ఈ ఇబ్బందులు ఉండేవి కాదని, ఇప్పుడు బిల్లుల సకాలంలో మంజూరవ్వక అప్పుల పాలమయ్యామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. మరోవైపు కోర్టు ఖర్చుల పేరుతో మున్సిపాల్టీ నిధులు అనవసరంగా ఖర్చవుతున్నాయనే విమర్శలూ వస్తున్నాయి.

## సుడిదోమను నియంత్రించకుంటే దిగుబడికి దెబ్బే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వరిలో సుడిదోమ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, సమగ్ర యాజమాన్య చర్యలతో వ్యవసాయాన్ని లాభసాటి చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిడిఎ ఎం.శివకుమారి సూచించారు. నరసరావుపేట మండలం లింగంగుంట్లలో 'పొలం పిలుస్తోంది'లో భాగంగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. వరిలో జింకు సూక్ష్మ ధాతులోపాన్ని, సుడిదోమను గుర్తించారు. వరి నాటిన 2-4 వారాల్లో ముదురు ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరు వైపులా తుప్పు లేదా ఇటుక రంగు మచ్చలు కనబడతాయని, ఆకులు చిన్నవిగా పెలుసు పేలుసుగా ఉండి వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయని చెప్పారు. నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 5-7 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సుడిదోమ, పాముపొడ తెగులు (కుళ్ళు తెగులు), అగ్గి తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని చెప్పారు. పొలాలను తరచూ పరిశీలించుకుంటూ తగిన యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. సుడిదోమ వరి మొక్క మొదల వద్ద ఆశించి రసం పీల్చడంతో సుడులు సుడులుగా ఎండిపోతాయని, ఇదే జరిగితే దిగుబడులు తగ్గుతాయని హెచ్చరించారు. సుడిదోమ నివారణకు 3 రోజుల పాటు

వరి పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

నీరు లేకుండా ఆరబెట్టి గానుడైనోటేఫ్యురాన్ 80 గ్రాములు లేదా పెయిమెట్రొజెన్ 120 గ్రాములు లేదా ఇతిప్రోలు 50 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. పాముపొడ తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 400 మిల్లీ లీటర్లు లేదా ప్రోపికొనజోల్ 200 అలాగే అగ్గి తెగులు ఆశించిన పొలాలకు ట్రైసిక్లాజోల్ 120 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎడిఎ పి.మస్తానమ్మ, మండల వ్యవసాయాధికారి వి.నరేంద్రబాబు, విఎఎ పి.విజయదుర్గ, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

## పంచాయతీ వారోత్సవాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలపై డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పాల్గొన్నారు. ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో గుర్తించిన 719 పనులకు రూ.85 కోట్లతో పండుగ వాతావరణంలో శంకుస్థాపనుల చేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. అనంతరం దీనిపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమై చర్చించారు. కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.

### ఐసిఐసిఐ బ్యాంకు కుంభకోణంలో

## బాధితులకు ప్రతిపైసా అప్పజెప్పాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సంచలనంగా మారిన ఐసిఐసిఐ బ్యాంకు కుంభకోణంలో నష్టపోయిన ప్రతిఒక్కరికీ న్యాయం జరగాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్యాంకు మాజీ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కలసి రూ.కోట్లు మోసం చేస్తుంటే బ్యాంకు యంత్రాంగం కళ్లు మూసుకుందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట చిలకలూరిపేట అనుకుంటే నరసరావుపేటలోనూ ఇదే తరహా మోసం వెలుగుచూడడం, అదే మేనేజర్ విజయవాడలోనూ పనిచేయడంతో అక్కడ ఇంకా ఏం చేసి ఉంటారనే అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. దీనిపై సీబీఐ విచారణ కూడా జరిపించాలన్నారు. ఖాతాదార్లకు ప్రతిపైసా తిరిగివ్వాలని, అందుకు బ్యాంకు హామీ ఇవ్వాలని కోరారు.

## జాబ్ మేళాలో 32 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు నైపుణ్యాభివృద్ధి సంస్థ కృషి చేస్తోందని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజీరావు అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేట మండలంలోని లింగంగుంట్లలో గల నాక్ ట్రైనింగ్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. జాబ్‌మేళాకు 5 కంపెనీలు పాల్గొనగా 80 మంది హాజరయ్యారని, 32 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారికి నాక్

నియామక పత్రాలు అందుకుంటున్న అభ్యర్థులు

ట్రైనింగ్ సెంటర్ ఎ.డి నరసింహారావు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వి.సిహెచ్ రామాంజనేయులు, జిల్లా ప్లేస్మెంట్ అధికారి ఎం.రవీంద్ర నాయక్, నరసరావుపేట స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ ఎం.వీరాంజనేయులు, జె.సురేష్, ఎ.రమ్య పాల్గొన్నారు.

## 27న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జిల్లా స్థాయిలో ఈనెల 27న చెకుముకి సైన్స్ పరీక్షలను పట్టణంలోని సాదినేని చౌదరయ్య పాఠశాలలో నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు. ఈనెల 6, 7 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి వర్క్‌షాపు వివరాలను రాష్ట్ర కార్యదర్శి బుజ్జిబాబు వివరించారు. శ్రీనివాసరెడ్డి, టి.ప్రతాపరెడ్డి, ఉన్నవ రాజేష్, ఎవి శివయ్య, టి.కోటేశ్వరావు పాల్గొన్నారు.

## నకిలీల విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గొద్దు : ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

ఎరువులు, పురుగుమందుల నకిలీ, కల్తీ, బ్లాక్‌మార్కెట్ మాఫియా తాట తీయాలని అధికారులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ఒత్తిళ్లకు తలొగ్గొద్దని, లైసెన్స్‌ల రద్దుతో పాటు క్రిమినల్ కేసులు పెట్టడానికీ వెనకాడొద్దని చెప్పారు. దీనిపై పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో ఎమ్మెల్యే మంగళవారం మాట్లాడారు. ఎరువుల కొరత లేకుండా చూడాలని, ఎరువుల అక్రమ నిల్వలు, నకిలీ ఎరువులు, అనుమతి లేని బయో ఉత్పత్తుల ఉనికి ఎక్కడ కనిపించినా చర్యలు తీసుకోవాలని కోరారు. డీఏపీ కొరత ఉన్నట్లు పలు మండలాల రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని, వారికి సరిపడినంత డీఏపీ సరఫరా చేయాలని కోరారు. మిర్చి, పత్తి, కంది ఎక్కువ సాగు చేస్తున్నందున నాణ్యతలేని పురుగుమందులు వచ్చే అవకాశం ఉందని, వ్యవసాయ శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పురుగుమందుల దుకాణాల్లో రిజిస్టర్లు తనిఖీ చేయాలని తేడా కనిపిస్తే ఆ దుకాణాలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని చెప్పారు. రైతులు నష్టపోయినచోట్ల నకిలీ ఎరువులు, బయో ఉత్పత్తులు అమ్మిన వ్యాపారులపై కేసులు పెట్టి పరిహారం ఇప్పించాలన్నారు.

కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న కమిషనర్

## భువనేశ్వర్ కార్పొరేషన్‌ను సందర్శించిన జిఎంసి కమిషనర్

**ప్రజాశక్తి-గుంటూరు :** ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆస్తిపన్ను, నీటి సరఫరా, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అమలు తీరు, ఘన వ్యర్థాల నిర్వహణపై అధ్యయనంలో భాగంగా మంగళవారం భువనేశ్వర్ మునిసిపల్ కార్పోరేషన్‌ను గుంటూరు నగర కమిషనర్ మంగళవారం సందర్శించారు. వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు భువనేశ్వర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ రాజేష్‌ప్రభాకర్ పాటిల్ స్వాగతం పలికి కార్పోరేషన్ వివరాలు తెలియజేశారు. కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్, వాటర్ ఫిల్టరేషన్ పాయింట్స్, డిస్ట్రిబ్యూషన్ విధానం, తాగునీటి సరఫరా, చార్జీలు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను పరిశీలించారు.

## పట్టణ ప్రణాళిక అధికారులకు వార్డుల కేటాయింపు

**ప్రజాశక్తి-గుంటూరు**

గుంటూరు నగరపాలక సంస్థలోని పట్టణ ప్రణాళిక అధికారులకు వార్డుల వారీగా విధులు కేటాయించడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీల్లో గుంటూరు నగరపాలక సంస్థలో పట్టణ ప్రణాళిక విభాగంలో కొందరు అధికారులు బదిలీకావడం, మరి కొందరు బదిలీల్లో రావడం జరిగిందన్నారు.గుంటూరు నగరంలోని 4 జోన్లకు ఎలక్షన్ వార్డుల వారీగా అధికారులకు విధులు కేటాయించామని తెలిపారు. మొదటి జోన్‌లోని 1,2,4,47,48,50 నుండి 57వ వార్డు వరకూ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా జె.సూరజ్‌కుమార్, ఎస్.ఫజులార్ రెహ్మాన్ ఏసిపి (ఇంచార్జి), సిహెచ్.సువర్ణకుమార్ టిపిఎస్, మరో ముగ్గురికి టిపిబిఓ(ఇంచార్జి)లకు విధులు కేటాయించారు. రెండవ జోన్‌లోని 3, 5 వార్డుల నుండి 17వ వార్డుల వరకు డిప్యూటీ సిటీ ప్లానర్‌గా జె.సూరజ్‌కుమార్, డి.మల్లికార్జున ఏసిపి (ఇంచార్జి), ఎస్.కె.రసూల్ టిపిఎస్, మరో ముగ్గురికి టిపిబిఓ(ఇంచార్జి)లకు విధులు కేటాయించారు. మూడో జోన్‌లోని 18వ వార్డు నుండి 31వ వార్డు వరకూ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా జె.సూరజ్‌కుమార్, సిహెచ్.వెంకటేశ్వర్లు ఏసిపి, ఏ.లక్ష్మణ స్వామి టిపిఎస్, మరో ముగ్గురికి టిపిబిఓ(ఇంచార్జి)లకు విధులు కేటాయించారు. నాల్గవ జోన్‌లోని 32 వార్డు నుండి 49వ వార్డు వరకూ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా జె.సూరజ్‌కుమార్, ఎస్.ఫజులార్ రెహ్మాన్ ఏసిపి (ఇంచార్జి), కె.వి.సత్యనారాయణ టిపిఎస్, మరో ముగ్గురికి టిపిబిఓ(ఇంచార్జి)లకు విధులు నియమించారు. అలాగే రీసర్వేకి డిసిపి సూరజ్‌కుమార్, ఏసిపి వెంకటేశ్వర్లులకు, డిస్‌ప్లే డివైస్ పర్మిషన్ ఫీజుల పర్యవేక్షణకు ఎస్.ఫజులార్ రెహ్మాన్ ఏసిపి (ఇంచార్జి)కి భాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. జిఎంసి నూతనంగా కేటాయించబడ్డ సర్వేయర్లు షేక్.మహబూబ్ సుభాని (గుంటూరు తూర్పు నియోజకవర్గం, ఏటుకూరు, బుడంపాడు, పొత్తూరు, చౌడవరం, గోరంట్ల, అమరావతి రోడ్ తూర్పు వైపు, రెడ్డిపాలెం), బి.లక్ష్మీనారాయణ (గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, అంకిరెడ్డిపాలెం, నల్లపాడు, పెద్దపలకలూరు, అడవితక్కెళ్ళపాడు, గోరంట్ల, అమరావతి రోడ్ పశ్చిమ వైపు) లకు కూడా ప్రాంతాలు కేటాయించామని తెలిపారు.

మాట్లాడుతున్న చాంద్‌బాషా

## దసరాకైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేనా

**ప్రజాశక్తి-గుంటూరు**

ఉద్యోగులకు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, సరెండర్ లీవు బకాయిలు గత రెండు సంవత్సరాలుగా చెల్లించలేదని, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన మెడికల్ రీయంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. మంగళవారం నగరంపాలెంలోని సంఘం జిల్లా ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కూడా జరగలేదనీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. 2023 జులై 1 నుండి ఇవ్వాల్సిన 12వ వేతన సవరణ కమీషన్‌ను నియమించాలని, నివేదిక ఆలస్యం అయితే తక్షణమే ఐఆర్‌ను 29 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను విజయదశమి కానుకగా చెల్లించాలని ముఖ్యమంత్రిని కోరారు. పెండింగ్లో ఉన్న డిఎ బకాయిలు కూడా చెల్లించాలని కోరారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ఉద్యోగులు సహాయక చర్యల్లో పాల్గొని ప్రభుత్వ ప్రతిష్టను మరింతగా పెంచారని తెలిపారు. ఈకార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పెద రత్తయ్య, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ కోశాధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శన

**ప్రజాశక్తి - పెదకాకాని**

ఇజ్రాయిల్, అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ పాలస్తీ నాకు సంఘీభావ ప్రదర్శన మంగళవారం పెదకాకానిలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఎం నాయకులు నన్నపనేని శివాజి మాట్లాడుతు . ఇజ్రాయిల్ దాడుల వల్ల పాలస్తీనాకు చెందిన 10 లక్షల మంది శరణార్థులుగా మారారని వారిని సైతం అక్కడ ఉండనీయకుండా, దౌర్జన్యంగా దేశం నుండి వెళ్లగొట్టే దుశ్చర్యలకు ఇజ్రాయిల్ పాల్పడుతోందని తెలిపారు. ఏడాది కాలంగా ఇజ్రాయిల్ అక్రమంగా దాడులు చేస్తూ వేలాది మందిని పాలస్తీనీయులను దయా, జాలి లేకుండా చంపిందన్నారు. యుద్ధ నియమాలు కూడా పాటించకుండా పాలస్తీనీయులపై దాడులకు తెగబడుతోందని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దాని వెనుక అమెరికా ఉంటుందని, ఇక్కడ కూడా ఇజ్రాయిల్‌కు అండగా ఉంటూ దాడులను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశాలు నిర్వహించి వెంటనే యుద్ధాన్ని నిలువరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బురదగుంట సాంబయ్య, చెన్నం రామకృష్ణారావు, ఎ నాగేశ్వరరావు, శివలింగం సామ్రాజ్యం, బొజ్జా విజయలక్ష్మీ, కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో మాట్లాడుతున్న ఎన్ శివాజి

# నాటకోత్సవాలకు ప్రజాదరణ

### రెండో రోజుకు వీణా అవార్డ్స్ జాతీయ స్థాయి ప్రదర్శనలు

### పద్మవిభూషణ్ ఏఆర్ కృష్ణ జాతీయ పురస్కారం అందుకున్న డిఎస్ఎన్ మూర్తి

చిగురుమేఘం నాటికలో సన్నివేశం

**ప్రజాశక్తి-తెనాలి**

పట్టణానికి చెందిన కళల కాణాచి, విజయవాడ వేద గంగోత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక, నాటిక పోటీలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాటకోత్సవాలకు సంబందించి రూపొందించిన విపంచి పుస్తకావిష్కరణ నిర్వహించారు. అలాగే పద్మభూషణ్ ఏఆర్ కృష్ణ జాతీయ రంగస్థల పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు డాక్టర్ డిఎస్ఎన్ మూర్తికి అందించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్, చెరుకుమల్లి సింగారావు, అప్పాజోస్యుల సత్యనారాయణ, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

**మంత్రముగ్ధుల్ని చేస్తున్న కళాకారుల ప్రదర్శనలు**

నాటక ప్రదర్శనల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన శ్రీ కళానికేతన్ బృందం సమకాలీన సాంఘిక పద్య నాటకం 'సంజవెలుగు' ప్రదర్శించారు. తడకమళ్ళ రామచంద్రరావు రచనకు డాక్టర్ వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు. కాలంతో పాటు పరుగులు పెట్టాలనే మనుషుల తాపత్రయంలో బంధుత్వాలు, అనుబంధాలకు ఆస్కారం లేకుండా పోతుంది. పిల్లలు కూడా తల్లిదండ్రులు ఏం సంపాదించారు, తమకు ఏమి ఇచ్చారు, వాటిని పంచుకోవటం ఎలా అన్నదోరణిలో ప్రస్తుతం వ్యవహ రిస్తున్నారు. తల్లిదండ్రుల ఆస్తుపాస్తులను పంచుకున్నప్పటికీ వారి ఆలనా పాలన చూడటంలో వంతులు పెట్టుకుం టున్నారు. తల్లిదండ్రులను కూడ పంచుకుంటున్నారు. అప్పటికీ కుదరకపోతే ఏదో ఆశ్రమంలో వారికి ఆసరా కల్పించేదిశగా ఆలోచిస్తున్నారు. మన పిల్లలు ఇదే దోరణితో వ్యవహరిస్తారా..అదే జరిగితే మన పరిస్థితి ఏమిటన్న దృక్పదంతో సాగే నాటకం సందేశాత్మకంగా నిలిచింది. రెండో ప్రవర్శనగా విశాఖ ఉక్కునగరం చైతన్య కళాస్రవంతి వారి 'మంత్ర నగరి' సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. మనుషులు మరమనుషులుగా మారుతున్న తరుణంలో కృత్రిమ తెలివితేటలపై ఆధారపడుతున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌తో పనిచేస్తున్న కాలంలో ప్రేమలు, ఆప్యాయతలు కూడా ఆర్టిఫీషయల్‌గానే ఉన్నా యని, మనుషుల్లో సాధారణ తెలివితేటలతో పాటు, మానవత్వం కూడా ఉండాలన్న సందేశంతో సాగిన నాటకానికి మాడభూషి దివాకర్‌బాబు రచనకాగా, పి.బాలాజి నాయక్ దర్శకత్వం వహించారు. మూడవ ప్రద ర్శన వెలగలేరు ఆర్ట్స్ థియేటర్ వారి 'నిశి' నాటిక సమాజంలో మనిషి కోరికలను తీర్చు కోవటానికి అడ్డ దారులు తొక్కుతున్నాడు. తనను తాను కాపాడుకునే ప్రయ త్నంలో తను తీసుకున్న గోతిలో తానే పడతాడు. ఇలాంటి సంఘటనలకు కారణాలేంటి, అలాంటివి కుటుంబాల్లోకి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియ జేప్పటమ 'నిశి' నాటిక ఇతివృతం. నాటికను పోలుదాసు శ్రీనివాసరావు స్వీయ రచన, దర్శకత్వంలో నటీనటులు అద్భుతంగా ప్రదర్శించారు. నాల్గవ ప్రరద్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారు 'చిగురు మేఘం' నాటిక గ్రామీణ ప్రాంతంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కొడుకుని డాక్టర్ చదివించిన తల్లిదండ్రులు అతనిపై ఎన్నో ఆశలు పెట్టి కుంటారు. డాక్టర్ కోర్సు పూర్తి చేసిన కొడుకు, తనతో పాటే ఎంబిబిఎస్ చదివిన మరో యువతిని వివాహం చేసుకుంటాడు. అంతా భార్య ఆదిపత్యంలో కార్పోరేట్ హాస్పిటల్స్ తరహాలో డబ్బు సంపాదనకు అలవాటు పడతారు. ఆ మైకంలో సొంత ఊరు, తల్లిదండ్రులను సైతం విస్మరిస్తారు. దాదాపు పదేళ్ళ తరువాత కొడుకు కోసం చేయించిన గొలుసు ఇచ్చేందుకు డాక్టర్ కొడుకు వద్దకు వచ్చిన తండ్రి అతని మెడలో బంగారు గొలుసు వేసి మురిసి పోతాడు. అదే సమయంలో ఆనారోగ్యంతో ఉన్న తల్లి కొడుకు చేతిలోనే మరణిస్తుంది. వైద్యం అందక మరణించిన తల్లిని చూసి చలించిన కుమారుడు పట్టణం వదిలి తన గ్రామంలో వైద్య సేవలందించేందుకు వెళ్ళడం, పేదలకు వైద్యం అందించటంతో గ్రామస్తుల్లో చిగురించిన ఆశే 'చిగురు మేఘం' ఇతి వృత్తంగా సాగింది. కొవ్వూరి సత్యనారాయణ రచనకు, యేపూరి హరిబాబు దర్శకత్వం వహించారు.

సంజవెలుగు నాటకంలో సన్నివేశం

ఏఆర్ కృష్ణ జాతీయ పురస్కారం అందుకుంటున్న డిఎస్ఎన్ మూర్తి

## భారాలకు వ్యతిరేకంగా పౌలు స్ఫూర్తితో పోరాడాలి

### కటికల పౌలు వర్ధంతి సభలో సిపిఎం నాయకుల పిలుపు

**ప్రజాశక్తి - తాడేపల్లి**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకొని పనిచేయటం ద్వారా ప్రజల్లో మమేకమవుదామని సిపిఎం పట్టణ కమిటీ నాయకులు వేముల దుర్గారావు కార్యకర్తలను కోరారు. మంగళవారం సిపిఎం పట్టణ నాయకులు కటికల పౌలు 9వ వర్ధంతి ముగ్గురోడ్డులోని సిపిఎం కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముందుగా పౌలు చిత్రపటానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలు తీసుకొని పౌలు పని చేశారని కొనియాడారు. వర్గ సమస్యలతో పాటు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేదానికి కృషి చేశారని కొనియాడారు. పాలకవర్గ పార్టీలు ఏవైనా ప్రజలపై భారాలు వేయటంలో ముందు ఉంటాయని విమర్శించారు. విధానాల మార్పు కోసం కమ్యూనిస్టులను ఆదరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. చనిపోయి రెండు గంటల ముందు కూడా పౌలు సిఐటియు ఇచ్చిన పిలుపును జయప్రదం చేయ టానికి సమాయత్తమౌతూ మృతి చెందటం బాధాకరమన్నారు. భారాలకు వ్యతిరేకంగా పౌలు స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, దర్శనపు విజయబాబు, ఎం లీలమ్మ, గోపమ్మ , ఫిరోజ్, డి దేవకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన దరఖాస్తులు

## అన్ని దుకాణాలకు పోటా పోటీ

## గుంటూరులో 2327, పల్నాడు 1234

## దరఖాస్తులతోనే భారీ ఆదాయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు,పల్నాడు జిల్లాల్లో మద్యం దుకాణాలకు విపరీతమైన పోటీ ఏర్పడింది. దరఖాస్తుల దాఖలుకు బుధవారం ఆఖరి తేదీ కావడంతో మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు ఎక్కువగా దరఖాస్తులు దాఖలు అయ్యాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. బుధవారం రాత్రి 12 గంటలకు ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఈనెల 11న దుకాణాల కేటాయింపునకు లాటరీ తీస్తారు. ప్రకటించిన అన్ని దుకాణాలకు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. మొత్తం 14 నియోజకవర్గాల పరిధిలో టిడిపి ప్రజా ప్రతినిధుల అనుచరులే ఎక్కువగా దరఖాస్తులు చేసినట్లు కన్పించింది. చాలా చోట్ల సిండికేట్ల ప్రభావం ఎక్కువగా కన్పించింది. మీకు వస్తే మేం సహకరిస్తాం. మాకు వస్తే మీరు సహకరించండి అనే పద్ధతిలో ఎక్కువ మంది నాయకులు వేర్వేరు పేర్లతో దరఖాస్తులు దాఖలు చేశారు. గుంటూరు జిల్లాలో మొత్తం 127 దుకాణాలకు గాను ఇప్పటి వరకు2327 దరఖాస్తులు అందాయి. మంగళగిరి నియోజకవర్గంలో కొన్ని దుకాణాలకు 20 వరకు దుకాణాలకు వచ్చాయని తెలిసింది. పల్నాడు జిల్లాలో మొత్తం 129 దుకాణాలకు గాను ఇప్పటి వరకు 1284 దరఖాస్తులు వచ్చాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి, నడికుడిలో ఉన్న దుకాణాలకు అధిక పోటీ ఏర్పడింది.దాదాపు 30 దరఖాస్తులు వచ్చినట్లు తెలిసింది. రెండు జిల్లాల పరిధిలో 256 మద్యం దుకాణాలకు 2 సంవత్సరాల పరిమితి మేరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.ప్రతి దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా నిర్ణయించారు. రెండు జిల్లాల పరిధిలో 3611 దరఖాస్తులు రావడం వల్ల దాదాపు రూ.72.22 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిసింది.

**మంగళవారం రాత్రి 11 గంటల వరకు వచ్చిన దరఖాస్తులు :**

**గుంటూరు జిల్లా మొత్తం దుకాణాలు : 127**

**ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు : 2327**

**పల్నాడు జిల్లా మొత్తం దుకాణాలు : 129**

**ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు 1284**

# బాలికా సంరక్షణ చట్టంపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలికా సంరక్షణ చట్టంపై వ్యాసరచన, డిబేట్, పెయింటింగ్ పోటీలు నరసరావుపేట మండలంలోని శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ జిల్లా విస్తరణ మీడియా అధికారి కె.సాంబశివరావు పాల్గొని బాలికా సంరక్షణ చట్టం, బాలికలు ఎదుర్కొనే సమస్యలపై ప్రసంగించారు. జిల్లా సైన్స్ అధికారి ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలిక సంరక్షణ చట్టాలను పటిష్టం చేసేందుకు సన్నాహాలు చేస్తోందని ఆయా చట్టాలపై బాలికలకు అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. వ్యాసరచన పోటీలో నరసరావుపేట మండలం యలమంద జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని ఓ.చంద్రిక, చిలకలూరిపేట మండలం గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని ఎం.హరిణి, లింగంగుంట్ల శంకరభారతిపురం జెడ్‌పి హైస్కూలు విద్యార్థిని కె.భాను, అదేవిధంగా డ్రాయింగ్ పోటీలలో సత్తెనపల్లి హోలీ ఫ్యామిలీ స్కూల్ విద్యార్థిని జె.శతికషైనీ, నరసరావుపేట మండలం ఇస్సపాలెం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థిని టి.సంధ్యారాణి, శంకరభారతీపురం జెడ్‌పిహైస్కూలు విద్యార్థిని వి.చంద్ర హాసిని, డిబేట్‌లో యలమంద జెడ్‌పిహైస్కూల్ విద్యార్థిని షేక్.పి.ఆసియా, ఫణిధం జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థిని డి.భార్గవి, నాదెండ్ల మండలం కనపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.రష్మితలు ఆయా పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారని ప్రకటించారు. విజేతలకు ఈ నెల 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని నరసరావుపేట కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పార్వతి, ఉపాధ్యాయులు వరప్రసాద్, పూర్ణ, శివరాజు, సుబ్బారావులక్ష్మీ, వెంకటరత్నం పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జీవితంలో ఏదైనా సాధించాలంటే విద్య ఒక్కటే ఆయుధంగా మలుచుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రఖ్యాత శాత్రవేత్త డిప్యూటీ డైరెక్టర్ జి.గ్రహదురై అన్నారు. నరసరావుపేట మండలం కోటప్పకొండ రోడ్డులోని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ స్పేస్ వారోత్సవాలలో భాగంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ బ్లాక్ ప్రాంగణంలో శాస్త్రవేత్త జి.గ్రహదురై, కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావులు ప్రఖ్యాత శాస్త్రవేత్త భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రహదురై తన స్వస్థలానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త కలాం విగ్రహం ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఇంజనీరింగ్ విద్య ద్వారా నూతన ఆవిష్కరణలు ఆవిష్కరించాలన్నారు. పుట్టి పెరిగిన ప్రాంతానికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఇసిఇ డిపార్ట్‌మెంట్ విద్యార్థులకు సిబ్బందికి చంద్రయాన్ 1, 2, 3 లో ఇస్రో జట్టు ఎదుర్కొన్న సమస్యలు వాతావరణ సమస్యలు గురించి జి.గ్రహదురై ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సైన్స్ ఫెయిర్, క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఛైర్మన్ తో పాటు వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, మిట్టపల్లి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీల్ అభినందించారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

2021లో ఏదైనా డిగ్రీ పూర్తయిన వారు గ్రాడ్యుయేట్స్ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలని పెదకూరపాడు తహశీల్దారు దానియేలు కోరారు. మంగళవారం పెదకూరపాడులోని కచేరి సెంటర్లో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృష్ణ-గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల నమోదు సెంటర్‌ను తహశీల్దారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో పాత ఓటర్‌లిస్ట్ ఉండదని, ప్రతిఒక్కరూ నూతనంగా ఓట్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు నమోదు అవసరమైన వారు ఏదైనా బీఏ, బీకాం, బీఎస్సీ, బీటెక్, ఎంబీబీఎస్ లాంటి ఏదైనా డిగ్రీ 2021 సంవత్సరానికి పూర్తి చేసిన వారు నమోదుకు అర్హులని అన్నారు. ఓటర్ నమోదుకు డిగ్రీ ప్రొవిజనల్, ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటోతో ఓటు నమోదు చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు, రాయపూడి సాంబశివరావు మాస్టారు, బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు, పెదకూరపాడు మాజీ ఉప సర్పంచ్ షేక్

## ఉద్యోగ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - యడ్లపాడు



డిప్యూటీ తహశీల్దార్ అనురాధ

ఐఇపిఆర్‌డి హుస్సేన్

యడ్లపాడు డిప్యూటీ తహశీల్దారుగా ఎస్.అనురాధ ఉద్యోగ బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. అలాగే యడ్లపాడు ఇఓపిఆర్‌డిఓగా షేక్ జాకీర్ హుస్సేన్ ఉద్యోగబాధ్యతలను చేపట్టారు. అదేవిధంగా కారుచోల విఆర్ఓగా కె.అగస్త్య లింగాచారి, జలది విఆర్ఓగా ఎవి.భాష, ఉన్నవ విఆర్ఓగా కె.అశోక్, కొండవీడు విఆర్ఓగా డి.కృష్ణచైతన్య, యడ్లపాడు(టు)విఆర్ఓగా ఎం.రఫేలయ్య, చెంగిస్‌ఖాన్‌పేట విఆర్ఓగా వై.బాబురావు, వంకాయలపాడు విఆర్ఓగా శివ.కోటేశ్వరరావు, మైదవోలు విఆర్ఓగా పి.అనూష తమతమ విధులను స్వీకరించారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పారిశుధ్యం పనులలో అధికారుల నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం ఆయన నరసరావుపేట పట్టణంలో పారిశుధ్యంపై సుడిగాలి పర్యటన చేశారు. మల్లమ్మ సెంటర్, స్టేషన్ రోడ్, సత్తెనపల్లి రోడ్, రావిపాడు నుండి ప్రధాన రహదారులు వెంబడి పారిశుధ్యాన్ని పరిశీలించారు. మురుగు, నీరు చెత్తా చెదారం పేరుకుపోవడాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. కాలినడకన పలు సచివాలయాలకి చేరుకొని సిబ్బందితో మాట్లాడి విధుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ రాజకీయాలను పక్కనపెట్టి పట్టణ అభివృద్ధికి ప్రజల కోరిక మేరకు అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అధికారులు వైసిపి ప్రభుత్వం ఉన్నట్లే వ్యవహరిస్తున్నారని నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించారు.ప్రజల అవసరాలు తీర్చేందుకే ఉద్యోగాలు చేస్తున్నట్లు ఉద్యోగస్తులు గుర్తించుకోవాలని తెలిపారు.మరోసారి పరిశీలనకు వస్తానని పారిశుధ్యం ఇలాగే ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సందర్శన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన పంటల నాణ్యతగాను ఆరోగ్యవంతమైనవిగా ఉంటాయని డిపిఎం కె.అమలకుమారి అన్నారు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న వరి పొలాలను డిపిఎం కె.అమల కుమారి మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,రైతులు పాల్గొన్నారన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న వరి పొలాలను డిపిఎం కె.అమల కుమారి సందర్శించారు. రసాయనాలు వాడకపోవటం వల్ల నేలలో వానపాములతో పాటు అనేక రకాల ఉపయోగపడే సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది నేలను గుల్ల పరుస్తాయని, తద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని రైతులకు వివరించారు.

నాగిరెడ్డిపాలెంలో వరి పంట దుబ్బలను పరిశీలించి రైతులకు సూచనలు చేస్తున్న డిపిఎం అమలకుమారి

జాతీయ తపాల వారోత్సవాల సందర్భంగా..

# 13న గుంటూరులో 10కె, 5కె, 3కె రన్

## ఎస్ఆర్ఎం వర్సిటీలో టి షర్టు, పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

జాతీయ తపాలా వారోత్సవాలను పురస్కరించుకుని ఏపీ సర్కిల్ తపాలా శాఖ ఆధ్వర్యంలో 13న గుంటూరులో ఇండియా పోస్టరన్ 2024ను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని విజయవాడ పోస్ట్ మాస్టారు, జనరల్ డీఎస్ వీఆర్ మూర్తి పేర్కొన్నారు. ఫిట్ ఇండియా - ఫిట్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో పౌరులందరిలోనూ ఆరోగ్య పరమైన జీవన విధానం అలవర్చాలన్న లక్ష్యంతో ఇండియా పోస్ట్ రన్ కార్యక్రమాన్ని జరుపుతున్నామని ఆయన వివరించారు. మంగళవారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రన్‌కు సంబంధించిన టీ-షర్ట్, పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. గుంటూరు లాడ్జ్ సెంటర్లో ఉన్న ఆంధ్ర లూథరన్ కళాశాల ఆవరణలో రన్ ప్రారంభమవుతుందనీ, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారని పేర్కొన్నారు. రన్ నిర్వహణలో సహకారం అందిస్తోన్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి పోస్ట్ మాస్టర్ జనరల్ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పోస్టు మాష్టరు జనరల్ కే సుధీర్ బాబు రన్ వివరాలను వెల్లడించారు. తపాలా శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రన్ కార్యక్రమాన్ని మూడు కేటగిరీల్లో

నిర్వహిస్తున్నామన్నారు. పాల్గొనే వారి వయస్సు, దూరాన్ని బట్టి 10కే, 5కే, మరియు 3కే రన్లను నిర్వహిస్తున్నామన్నారు. ఆహ్లాదకరంగా సాగే ఈ పరుగులో పాల్గొనేందుకు ఇప్పటి వరకూ 1000 మంది తమ పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని వివరించారు. పరుగులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఒక టీ - షర్ట్, ఫినిషింగ్ మెడల్, న్యూట్రిషన్ సపోర్ట్, అవసరమైన వైద్య సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. 13న జరిగే పోస్ట్ ఇండియా రనకు ప్రత్యేక ఆహ్వానితులుగా గుంటూరు శాసనసభ్యులు గల్లా మాధవి, నజీర్ అహ్మద్, జిల్లా కలెక్టర్, హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగిన టీ-షర్ట్, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పోస్టల్ అధికారులతో పాటు ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఇంజినీర్ - ఇన్-ఛీఫ్ నయిముల్లా, గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యల్లమందయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లికి చెందిన రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్‌కు సీఎం సహాయ నిధి నుండి రూ.ఐదులక్షల చెక్కును మంగళవారం తాడేపల్లి లోని ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు అందజేశారు. గత కొంతకాలంగా సుందర్‌రావు డయాలసిస్ సమస్యతో బాధపడుతున్నారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి సుందర్‌రావుకు సాయం అందేవిధంగా కృషి చేశారు.. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కేలి వెంకటేశ్వరరావు, ఏ.మురళి, ఎం.పుల్లారెడ్డి, టి.గోపి, ఎస్.కిరణ్, సిహెచ్.లక్ష్మి భాగ్యలక్ష్మి , డి.హరికృష్ణ, సిహెచ్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఏసిఇ యోబు మృతికి వర్సిటీలో నివాళి

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి (ఏసిఇ)గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన నంబూరు యోబుకు వర్సిటీ ఘననివాళులు అర్పించింది. ఈ మేరకు మంగళవారం పరిపాలన భవనంలో యోబుకు సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ కె.గంగాధరరావు, యోబు సేవలను కొనియాడారు. వర్సిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారన్నారు. కింది స్థాయి ఉద్యోగి నుంచి ఉన్నత స్థాయి అధికారిగా విధులు నిర్వహించి ఎన్నో కష్టతరమైన బాధ్యతలు నిర్వర్తించారన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రెక్టర్ ఆచార్య కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్ ఎస్ఎన్ రవి కుమార్, అడ్మిషన్ల డైరెక్టర్ బ్రహ్మాజీరావు, వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, కోశాధికారి ఆనంద్, యూనియన్ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఉద్యోగసంఘం నాయకులు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## ఒబిసిల సమస్యలపై పార్లమెంటులో చట్టాలు చేయాలి : కేసన

ప్రజాశక్తి - మంగళగిరి

ఒబిసిల సమస్యల పరిష్కార దిశగా పార్లమెంట్‌లో చట్టాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ జనాభాలో 90 శాతం గా ఉన్న అణగారిన వర్గాలు, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీలకు ఎటువంటి అవకాశాలు లేవన్నారు. 90 మంది టాప్ ఐఏఎస్ అధికారులే భారత బడ్జెట్ రూపకల్పన చేస్తారని, కానీ ఆ 90 మందిలో, దేశ జనాభాలో 50 శాతం ప్రజలకు ప్రాతినిధ్యం వహించే బీసీ ఐఏఎస్‌లు ముగ్గురు, 15 శాతం ఉన్న ఎస్సీలకు ముగ్గురు, 8 శాతం ఉన్న ఎస్టీలకు ఒక్కరు ఐఏఎస్‌లకు మాత్రమే ప్రాతినిధ్యం ఉందన్నారు. అలాంటప్పుడు అట్టడుగు వర్గాలుగా ఉన్న ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు.ఇలాంటి నిజాలు బయటకు రాకూడదని బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు కులగణనను వ్యతిరేకిస్తున్నాయని వారు విమర్శించారు. దీనికి తోడు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తున్నారని, దీనివల్ల రిజర్వేషన్లు లేకుండా పోతాయని, ఆ దిశగా కేంద్రంలోని అధికార బిజెపి, గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తూ ఉందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆధిపత్యకుల కార్పొరేట్ శక్తుల అడుగులకు మడుగులొత్తాలనే చూస్తుందన్నారు. దేశ ప్రధాన సమస్యలైన అణగారిన వర్గాలకు చెందిన ఒబిసిల సమస్యలపై పార్లమెంటులో చట్టాలు చేసి, దేశ జనాభాలో 90శాతంపైగా ఉన్న నిమ్నకుల-శ్రామికవర్గ ప్రజల్ని ఆదుకుందామని వారికి ఏ మాత్రం పట్టడం లేదని తీవ్రంగా విమర్శించారు.

# ట్రాఫిక్ జామ్ - వాహన రాకపోకలకు అవస్థ

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కొత్తూరు మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం సమీపంలో సింగల్ లైన్ బ్రిడ్జిపై గంటసేపటినుండి ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో బైపాస్ రోడ్ విజయవాడ నగరం వైపు వెళ్లే ద్విచక్ర వాహన దారులతో పాటు ఇతరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారంలో కనీసం ఒక రోజైనా ఈ ఇబ్బందులు తప్పడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. పట్నంలోని తూర్పు వైపు వందలాది అపార్డుమెంట్ల నిర్మాణం తర్వాత ఈ మార్గంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. 70 సంవత్సరాల కిందట నిర్మించిన సింగల్ లైన్ బ్రిడ్జి స్థానంలో రెండు లైన్ల బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం గతంలో ఆందోళన

నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులుపై అప్పటి ప్రభుత్వం కేసులూ నమోదు చేసింది. ఇప్పటికీ నాయకులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా ఈ బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోలేదు. గత ఎన్నికల్లో వైసిపి ఓటమి పాలైంది. టిడిపి అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వంలోనైనా సింగిల్ అయిన బ్రిడ్జి స్థానంలో రెండు లైన్ల బ్రిడ్జి నిర్మిస్తారని ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదాకా తమకు ఈ తిప్పలు తప్పవని పట్టణ ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ఆర్ శంకరన్ అడుగుజాడల్లో నడవాలి

## మాజీ ఐఎఎస్ అధికారి రమేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ యంత్రాంగం నిస్వార్ధంగా, నిజాయితీగా, పేదల పక్షపాతిగా కృషి చేసిన ప్రజల అధికారిగా మన్నలను పొందిన రిటైర్డు ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ అడుగుజాడల్లో నడవాలని మాజీ ఐఎఎస్ అధికారి డాక్టర్ పివి రమేష్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి గుంటూరులోని జన చైతన్య వేదిక హాల్లో జరిగిన కీర్తిశేషులు ఎస్ఆర్ శంకరన్ 14 వ వర్ధంతి సభకు డాక్టర్ పివి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ పివి రమేష్ ప్రసంగిస్తూ ఎస్ఆర్ శంకరన్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయక మన్నారు ఆంధ్రప్రదేశ్ లో దళితులు, గిరిజనులు,పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అన్నారు. దేశవ్యాప్తంగా ఆహార హక్కు చట్టం అమలు, వెట్టిచాకిరి నిర్మూలన చట్టం, జోగిని వ్యవస్థ నిర్మూలన, బొగ్గు గనుల జాతీయకరణ, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం,పేదలకు అసైన్డ్ భూముల కేటా యింపు, దళితులు గిరిజనులకు ఉప ప్రణాళిక అమలు, హాస్టల్స్ ఏర్పాటు, గిరిజన ప్రాంతా లలో ఐటీడీఏ ఏర్పాటు లలో ఎస్ఆర్ శంకరన్ కృషి అద్వితీయమన్నారు. ప్రభుత్వం పేదలకు అందించిన అసైన్డ్ భూములను అమ్ముకోరాదని వారి వారసులు అనుభవిం చుకునే హక్కు మాత్రమే ఉండాలని ఎస్ఆర్ శంకరన్ హక్కు కల్పించి వారికి భద్రతను అందిస్తే వైసిపి ప్రభుత్వం అసైన్డ్ భూములను అమ్ముకునే విధంగా చట్టం చేయడం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ ఎస్ఆర్ శంకరన్ జీవించినంత కాలం బడుగు వర్గాల అభివద్ధి కోసం కృషి చేసిన ధన్యజీవి అన్నారు. భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ అవార్డును తిరస్కరించినారని గుర్తు చేశారు. పౌర స్పందన కమిటీని ఏర్పాటు చేసి మావోయిస్టులకు ప్రభుత్వానికి మధ్య చర్చలకు అవకాశం కల్పించారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూసంస్కరణల అమలులో క్రియాశీలక పాత్ర పోషించినారన్నారు. తనకు లభించిన వేతనము మరియు పెన్షన్లు అత్యధిక భాగం పేద విద్యార్థుల విద్య కోసం కేటాయించిన మహనీయుడని తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఎస్. ఆర్ శంకరన్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం, మద్య వ్యతిరేక ఉద్యమంలో కృషి చేశామని గుర్తు చేసుకున్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పి. రామచంద్రరాజు, ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ మానవతా చైర్మన్ పావులూరి రమేష్, జనవిజ్ఞాన వేదిక నేత ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, ధనుంజయ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో ఎస్ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## మండల పరిధిలోని రోడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - దుగ్గిరాల : తెనాలి-విజయవాడ ప్రధాన రహదారి మండల పరిధిలోని దుగ్గిరాల నుండి రేవేంద్ర పాడు వరకు అధునాతన యంత్రాలతో మంగళవారం మరమ్మతులు ప్రారంభించారు. రూ.6 కోట్లు 50 లక్షల ప్యాకేజీతో బిఎం బ్యాచ్ వర్కులు ప్రారంభించారు. ఇది మొదటి లేయర్ అని ఇంకా రెండు లేయర్లు వేస్తామని తెలిపారు. అత్యంత అదనంగా ఈ రహదారిపై గతంలో అనేక ప్రమాదాలు జరిగి మరణించిన సంఘటనలూ

ఉన్నాయి. మండల కేంద్రం దుగ్గిరాలలోని ప్రధాన రహదారినీ తారు రోడ్డు వేసే ప్రాథమిక పనులు పూర్తి చేశారు. త్వరలో ఈ రోడ్డును పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

## డిప్యూటీ తహశీల్దారుగా బి.శ్రీనివాస్

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల డిప్యూటీ తహశీల్దారుగా బి.శ్రీనివాస్ ఉద్యోగబాధ్యతలను మంగళవారం చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో ల్యాండ్ మేటర్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా చేబ్రోలు మండలానికి వచ్చారు. తన దృష్టికి వచ్చిన ప్రతి అర్జీకి న్యాయం చేకూరేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

## ఇఒపిఆర్‌డి గా పి.పూర్ణశంకర్రావు

ప్రజాశక్తి -మేడికొండూరు

మండల ఇఓపిఆర్‌డిగా పాటిబండ్ల పూర్ణ శంకర్రావు ఉద్యోగబాధ్యతలను మంగళవారం చేపట్టారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా కొల్లిపర మండలం నుండి మేడికొండూరు మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పూర్ణ శంకర్రావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## 19న 'వాంబే కాలనీ'లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు

ఇటీవల విజయవాడలో సంభవించిన వరద తీవ్రత కారణంగా ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తుతున్న నేపధ్యంలో విజయవాడలోని 'వాంబే కాలనీ'లో ఈనెల 19న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ రాష్ట్ర సభ్య కార్యదర్శి మజ్జి బబిత కోరారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి సంబంధించిన సన్నాహక సమావేశాన్ని రాజధాని అమరావతిలోని మల్కాపురంలో సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. దీనికి ఎన్‌టిఆర్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ సుహాసిని ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరదల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. అనంతరం బబిత మాట్లాడుతూ వైద్య శిబిరంలో 62 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఇండియన్ పవర్ లిఫ్టింగ్ టీంలో సాదియా ఆల్మాస్

ప్రజాశక్తి - మంగళగిరి

సన్ సిటీ, సౌత్ ఆఫ్రికా దేశంలో ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే కామన్ వెల్త్ ఎక్యుప్డ్ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్, జూనియర్ పోటీల్లో పాల్గొనే ఇండియన్ పవర్ లిఫ్టింగ్ టీం లో మంగళగిరికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్ ఉందని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఎక్యుప్డ్ పవర్ లిఫ్టింగ్ 57 కేజీల కేటగిరీలో పాల్గొనడానికి అర్హత సాధించారని సాదియా అల్మాస్ పోటీల్లో పాల్గొనడానికి మంగళవారం బయలుదేరి వెళ్లారని తెలిపారు. ఆమె ఈ పోటీల్లో పతకం సాధించి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరావు, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్ ఎన్ వంశీకృష్ణ తదితరులు ఆల్మాస్‌కు అభినందనలు తెలిపారు.

గుంటూరులోని శాంసంగ్ అవుట్‌లెట్ వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు

## శాంసంగ్ కార్మికుల పోరాటానికి మద్దతుగా సిఐటియు ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు

తమిళనాడులోని శాంసంగ్ కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో గుంటూరులోని అరండల్‌పేట 11వ లైన్‌లో ఉన్న శాంసంగ్ అవుట్‌లెట్ వద్ద నిరసన తెలియజేసి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ మాట్లాడుతూ కార్మికులు 30 రోజులుగా ఆందోళన చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కరించకుండా కక్షసాధింపు చర్యలకు దిగడం సరైంది కాదని అన్నారు. ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం ఎవరైనా, ఎక్కడైనా యూనియన్ పెట్టుకోవడానికి చట్టం అనుమతిస్తుందని, దానిని కాలరాసే హక్కు యాజమాన్యానికి లేదన్నారు. సులభతర వ్యాపారం పేరుతో కార్పొరేట్లకు దోచి పెట్టడానికే కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్స్‌ను తెచ్చిందని అన్నారు. కంపెనీ యాజమాన్యం కార్మికులపై, ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. తక్షణమే యాజమాన్యం కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళనలను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, సాంబశివరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, సిహెచ్.శ్రీను, ఎస్.కే భాష, పవన్ పాల్గొన్నారు.

## చలపతిలో ఈ-పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

లాం, చలపతి ఫార్మసీ కాలేజీ లోని ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా ఈ-పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు వైద్య కళాశాల మానసిక విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.సాయికృష్ణ హాజరై మాట్లాడుతూ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సాయికృష్ణ తదితరులు

డాక్టర్ వి.సాయికృష్ణ మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సవాళ్లు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది కార్మికులను ప్రభావితం చేస్తాయన్నారు. ఒత్తిడి, ఆందోళన, బర్నౌట్, డిప్రెషన్ అనేవి సాధారణ సమస్యలని, వీటిని పరిష్కరించకుండా వదిలేస్తే, పనితీరు తగ్గటం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కూడా దారితీయవచ్చన్నారు. నిరాశ, ఆందోళన కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంవత్సరానికి ఒక ట్రిలియన్ నష్టం వాటిల్లితుందని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా వైకల్యానికి డిప్రెషన్, ఆందోళన ప్రధానకారణాలని, ఈ పరిస్థితులు అభిజ్ఞా పనితీరును తగ్గించగలవన్నారు. నిర్ణయం తీసుకునే సామర్థ్యాలను బలరుస్తాయని, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని తగ్గిస్తాయన్నారు. ఈ పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలలో చలపతి ఫార్మసీ కాలేజి విద్యార్థి యస్.ముఫసిరకు మొదటి బహుమతి, ఏలూరు సిఆర్ రెడ్డి ఫార్మసీ కాలేజి ఫర్హీన్ షఫియా పఠాన్‌కు ద్వితీయ బహుమతి, చలపతి కాలేజి మీనాక్షి శ్రీనివాస్‌కు తృతీయ బహుమతులు గెలుపొందారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, డాక్టర్ సాయికృష్ణ తదితరులు బహుమతులు అందజేశారు.

## గంజాయి బ్యాచ్ అరాచకాలను అరికట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ లోని రెడ్డి కాలేజి పరిసర ప్రాంతంలో గంజాయి బ్యాచ్ అరాచకాలు తట్టుకోలేకపో తున్నామని, వారిని నుండి తమకు రక్షణ కల్పిం చాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి ఎదుట మంగళవారం పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రెడ్డి కళాశాల పరిసరాల్లో గంజాయి బ్యాచి పెట్రేగిపోతున్నారని, ఇదేమని ప్రశ్నించిన తమ మీద భౌతిక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 30మంది గంజాయి బ్యాచి ప్రతి రోజు కాలేజి వెనుక గోడ దూకి కాలేజిలోకి ప్రవేశించి, గంజాయి సేవిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసు కొనివచ్చారు. వీరిని అడ్డుకోవటానికి యత్నించిన కాలేజి వాచ్ మెన్ పై దాడికి పాల్పడుతున్నారని వారు తెలిపారు. స్థానికుల తెలిపిన గంజాయి బ్యాచి ఆగడాలను పోలిసు ఉన్నత అధికారుల దష్టికి తీసుకొని వెళ్లి, తగు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే హామినిచ్చారు.



ఎమ్మెల్యే మాధవితో మాట్లాడుతున్న స్థానికులు

## 14 నుండి పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు

### రూ.15.35 కోట్లతో అభివృద్ధి పనులకు అనుమతులు : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఈనెల 14వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలను' ఘనంగా నిర్వహిస్తామని, రూ.15.35 కోట్లతో 176 పనులను గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పల్లె పండుగ-పంచాయితీ వారోత్సవాల నిర్వహణపై పవన్‌కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గుంటూరు కలక్టరేట్ నుండి వీసీ సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రూ.15.35 కోట్లతో 176 పనులకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అందులో 160 పనులు సీసీ రోడ్లు వేయడం , 16 పనులు సీసీ డ్రైన్ల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాకు ఉపాధి హామీ లేబర్ ప్రొటెన్షియల్ తక్కువగా వుందని, ఎక్కువ నిధులు కేటాయించిన జిల్లాల నుండి లేబర్ ప్రొటెన్షియల్ క్రింద నిధులు విడుదల చేస్తే మరిన్ని అభివృద్ధి పనులు జిల్లాలో చేపట్టడానికి అవకాశం వుందని కలెక్టర్ తెలిపారు. పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలకు సంబం ధించి జారీ చేసిన గైడ్‌లైన్స్ మేరకు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శంఖుస్థాపన పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, డిపిఓ సాయి కుమార్, జెడ్పి సిఈఓ జ్యోతిబసు , పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## తెగుళ్లను నిరోధించి దిగుబడుల పెంపుదల

### నూతన ఉత్పత్తులను విడుదల చేసిన నాట్కో సంస్థ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వివిధ రకాల పైర్లపై ఏర్పడిన తెగుళ్ల నివారణకు నూతన పురుగు మందులను మార్కెట్‌లోకి విడుదల చేసినట్టు నాట్కో క్రాప్ హెల్త్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజేష్ తెలిపారు. గుంటూరులోని ఒక హోటల్‌లో మంగళవారం వారు ఈ ఉత్పత్తులను విడుదల చేశారు. గ్లాంజ్‌చ బోస్ నెట్, నాట్ నెక్స్ కీటక నాశిని పురుగు మందులను విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ తెగుళ్ళ, క్రిమి కీటకాలను సమర్ధవంతగా నిరోధించేందుకు ఈ ఉత్పత్తులు బాగా పనిచేస్తాయన్నారు. అలాగే పర్యావరణాన్ని కాపాండేందుకు తమ సంస్థ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వాతావరణ మార్పుల వల్ల అధికంగా వస్తున్న చీడపీడలను ప్రాథమిక స్థాయిలోనే నిరోధించేందుకు వీటిని వినియోగించాలని కోరారు. ఆధునిక పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు చేయూతను ఇస్తున్నామన్నారు. ఉత్పాదకతను పెంచేందుకు తెగుళ్ల నివారణను ప్రాథమిక దశలోనే గుర్తించాలన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో నూతన ఉత్పత్తులను విడుదల చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ సార నర్సయ్య, రామిరెట్టి మాలకొండయ్య, గోపు అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

## జనవరిలో ప్రపంచ తెలుగు మహాసభలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య సమన్వయకర్త గా గుంటూరు నగరానికి చెందిన రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి రామచంద్ర రాజుని నియమించినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కేశిరాజు శ్రీనివాస్ ( గజల్ శ్రీనివాస్) తెలిపారు. మంగళవారం గుంటూరు నగరంలోని భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్ సమావేశ ము నకు అధ్యక్షత వహించిన గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణే ధ్యేయంగా 75 ఏళ్ల క్రితం సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి పెద్దలు ఆంధ్ర సారస్వత పరిషత్ ను ఏర్పాటు చేసి ఆంధ్ర భాషాభివృద్ధికి విశేష కృషి చేశారని వారి ఆశయ సాధన కోసం ఆంధ్ర సారస్వత పరిషత్ పని చేస్తున్నదని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రపంచ తెలుగు మహాసభలను మొదట భీమవరంలో, రెండవది రాజమహేంద్రవరంలో నిర్వహించా మని తెలిపారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు సాంస్కృతిక రాజధాని అయిన గుంటూరులో నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. రామచంద్ర రాజు మాట్లాడుతూ వచ్చే జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరులో నిర్వహి ంచనున్నామని, ఈ మహాసభలలో తెలుగు కళారూపాలు, తెలుగు పద్య విభావరి, తెలుగు సాహిత్య కార్యక్రమా లతో పాటు తెలుగు చలనచిత్ర ప్రముఖులతో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించనున్నా మని తెలిపారు. పరిషత్ ఉపాధ్యక్షులు, గురు సహస్రావధాని కడిమిళ్ళ వరప్రసాద్ ,ఆంధ్ర శాశ్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి చక్రవధానుల రెడ్డప్ప ధవేజి, సహకార దర్శి అడ్డాల వాసుదేవరావు, సభ్యులు సునీత, వాసిరెడ్డి విద్యా సాగర, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి వడ్లమాని, సాహితీ సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రముఖ వైద్యులు రమణ యశస్వి తదితరులు పాల్గొన్నారు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న గజల్ శ్రీనివాస్

## అంగన్వాడీలకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

### సిడిపిఒకు వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు, నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంగన్వాడి సెంటర్లకు కొత్తగా వచ్చిన ఫేస్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అంగన్వాడిలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సిడిపిఒ శ్రీలతకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశ్వరి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎస్కే సుజాత, గీత మాట్లాడారు. సెంటర్లలో రిజిస్టర్లు కొనాలంటే రిజిస్టర్ రూ. 160 నుండి 200 ఖర్చు అవుతుందని ఇది భరించలేకపోతున్నామని, గతంలో మాదిరిగా సెంటర్లకు రిజిస్టర్లు ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. జిల్లాలో హెల్పర్‌కి సంబంధించిన ప్రమోషన్లు ఇవ్వమని జీవో ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యేలు లెటర్ తెచ్చుకోమని అనడంతో అవకాశం ఉన్నా ప్రమోషన్లు ఆగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణులకు శ్రీమంతాలు, పౌష్టికాహార వారోత్సవాలు జరుపుతున్న క్రమంలో ప్రభుత్వం కేవలం రూ.250 మాత్రమే ఇస్తున్నదని, ఆ కార్యక్రమాలకు అయిన ఖర్చు మొత్తం వెంటనే ప్రభుత్వమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో కొన్నిచోట్ల అంగన్వాడీలకు బిఎల్ఓ డ్యూటీలు వేశారని వాటిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో రాజకీయ వేధింపులు ఎక్కువగా ఉన్నాయని, చాలా చోట్ల రాజీనామాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, బెల్లంకొండ లో రెండు సెంటర్లు ఊళ్లో రాజకీయ నాయకుల పై అర్జీలు పెడుతుంటే పదే పదే సూపర్వైజర్లు సిడిపివోలు విజిట్ చేస్తున్నారని, బెనిఫిషెస్ అంతా మంచిగా చెప్పినప్పటికీ రాజకీయ నాయకుల ఒత్తిడికి వారు వర్కర్లని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. పెదకూరపాడు నియోజకవర్గం బలుసుపాడు 2 ఓసి సెంటర్, ఖమ్మంపాడు 1ఎస్సీ సెంటర్, హుస్సేన్ నగర్ 2 ఎస్సీ సెంటర్, హుస్సేన్ నగర్ ఒకటి ఓసి సెంటర్లలో అంగన్వాడీలను సెంటర్లకు రానీయకుండా అడ్డుకుంటూ వేరే వాళ్ళతో వండిస్తున్నారని దీనిని అధికారులు కూడా చూస్తూ ఊరుకుంటున్నారని, తక్షణం వీళ్ళందర్నీ సెంటర్లకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్నికల కోడ్‌లో అమరావతి ఎస్సీ సెంటర్ రాజకుమారిని తొలగి ంచారని ఆమె ఏ ప్రచారంలోనూ పాల్గొనలేదని, ఆమెని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. నరసరావుపేట మండలంలో కొన్నిచోట్ల వర్కర్లు హెల్పర్స్ కూడా భయపడి రాజీనామాలు చేశారని అటువంటి వారందరి రాజీనామాలు రద్దుచేసి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న వర్కర్స్ మరియు హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మట్టి ఖర్చులు, నెల కొక టి ఏ బిల్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.